
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 31, జూలై 2024 | 16 పేజీలు


## తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీని వ్యతిరేకించాలి





**సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

వలిగొండ ప్రభాతవార్త: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు అన్యాయం చేసిన కేంద్రం తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలని, బీజేపీపై పోరాటంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముందుండాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.


2లో...

# జీరో బిల్లుకు ఎదురుచూపులు



- సాంకేతిక లోపాలతో గృహజ్యోతికి దూరం
- లోపాన్ని అధిగమించే పనిలో అధికారులు
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీలు
- దరఖాస్తులకే పరిమితమైన గృహలక్ష్మి

ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఆ తర్వాత విచారణ జరిపి అర్హులైన వారికి జీరో బిల్లు నమోదు చేశారు. పలు సాంకేతిక కారణాలతో అర్హులు సైతం జీరో బిల్లుకు దూరం అవుతున్నారు. దరఖాస్తులు చేసుకొని తమకు జీరో బిల్లు వర్తించలేదంటూ మండల పరిషత్తు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు ఏదో ఒక సమాధానం చెబుతూ సరి చేస్తామంటూ హామీ ఇస్తున్నారు. అమలులో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. గృహజ్యోతి పతకం కింద 200 యూనిట్లు విద్యుత్తు వినియోగించుకున్న వారికి ఉచిత విద్యుత్తుకు అర్హులు. ఎంతోమంది సాంకేతిక కారణాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జీరో బిల్లుకు దూరమవుతున్నారు.



2 లో..

## మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి



**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 30: ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల ద్వారా మెరుగైన సేవలు అందించేందుకుగాను అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ.నారాయణరెడ్డి ఆదేశించారు.

2లో...

# రుణమాఫీకి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

భువనగిరి,ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో బ్యాంకర్లు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు.



వివరాలు 2 లో..

# జీరో బిల్లుకు ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి...

అమలులో మాత్రం కార్యరూపం దాల్చడం లేదు. గృహజ్యోతి పతకం కింద 200 యూనిట్లు విద్యుత్తు వినియోగించుకున్న వారికి ఉచిత విద్యుత్తుకు అర్హులు. ఎంతోమంది సాంఏతిక కారణాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జీరో బిల్లుకు దూరమవుతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకోగా అధికారులు ఇచ్చిన స్లిప్పులను మండల పరిషత్ కార్యాలయాలకు తీసుకెళ్లి అధికారులకు చూపించి సవరించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ పథకానికి 8.50లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ప్రస్తుతము ఐదు లక్షల మంది వరకు మాత్రమే జీరో బిల్లును పొందుతున్నారు. మిగిలినవారు సాంకేతిక కారణాలతో జీరో బిల్లు పొందలేకపోతున్నారు. గృహ జ్యోతి పథకానికి నల్లగొండ జిల్లాలో 3,79,602 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో 2,75,272 దరఖాస్తులు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,09,919 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో 70 శాతం మేరకు జీరో బిల్లు పొందుతుండగా మిగిలినవారు అసంతృప్తి చెందుతున్నారు. అర్హత ఉండి కూడా పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక లోపాలను సవరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అవకాశం ఉండి జీరో బిల్లు పొందలేనివారు నిరాశ చెందుతున్నారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపి సాంకేతిక లోపాలను సవరించాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పథకం వర్తింపుకు ఎదురు చూస్తున్నారు. ఆరు గ్యారంటీలలో భాగంగా గృహలక్ష్మి పథకం కూడా ఒకటి. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయిస్తామని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. గృహలక్ష్మి పతకం కింద ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల, ఇంటి స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో సంవత్సరానికి 42వేల ఇళ్లను నిర్మిస్తామన్నారు. గృహలక్ష్మి పథకం కింద నల్లగొండ జిల్లాలో 4,42,101, సూర్యాపేట జిల్లాలో 3,16,885, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,06,555 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు దరఖాస్తులన్నిటిని ఆన్లైన్ చేశారు. త్వరలో ప్రక్రియను ప్రారంభించనున్నారు. కాగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పడకల గదులు ఇల్లు 16,254 మంజూరు కాగా నేటికి 6,391 పూర్తయ్యాయి. ఇప్పటివరకు 900 మంది లబ్ధిదారులకు మాత్రమే రెండు పడకల గదులు కేటాయించారు. మిగిలినవారు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఈ పథకానికి ప్రభుత్వము బడ్జెట్‌లో నిధులను కేటాయించిన నేపథ్యంలో గృహలక్ష్మిని వెంటనే అమలు చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు. గత ప్రభుత్వము 500 జనాభా కలిగిన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన సంగతి తెలిసిందే. నేటికి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నో గ్రామ పంచాయతీలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. పక్క భవనాలు లేక అసౌకర్యాల నడుమ గ్రామపంచాయతీ కార్యాలయాలను నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 336 గ్రామపంచాయతీలు అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీల గాను 201 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండడగా 108 గ్రామపంచాయతీలు అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. వీటన్నిటికీ పక్కా భవనాలు నిర్వహిస్తే ఇబ్బందులు తొలగనున్నాయి. అక్టోబర్ మాసంలో గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించనున్నందున కొత్త సర్పంచులు కొలువుదీరేలోపు అద్దె భవనాల్లో నిరర్వహిస్తున్న గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని పలువురు మాజీ సర్పంచులు కోరుతున్నారు. అద్దె భవనాల్లో గ్రామ పంచాయతీల కార్యాలయాలను నిర్వహిస్తుండడంతో అద్దెలు చెల్లించడంలో ప్రభుత్వంపై భారం పడుతుంది. ప్రభుత్వము ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేసి అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## తెలంగాణకు అన్యాయం చేసిన బీజేపీని వ్యతిరేకించాలి




మొదటి పేజీ తరువాయి...

మంగళవారం స్థానిక సాయి గేషన ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో అన్యాయం చేసిందని బీజేపీని నిలదీయాలని, ఒత్తిడి పెంచాలని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసే న్యాయబద్ధమైన విషయాల్లో సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మదెద్ల రాజయ్య, మండల కార్యదర్శి సిరిపంగి స్వామి, జెల్లెల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీకి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించారు

మొదటి పేజీ తరువాయి...



మంగళవారం రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల విడుదల కార్యక్రమం పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ, కోఆపరేటివ్, బ్యాంకర్ల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభా ప్రాంగణం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రెండవ విడుత ఋుణ మాఫీ నిధుల విడుదల ప్రకటన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెండవ విడుత రైతు రుణ మాఫీ క్రింద మంగళవారం జిల్లాలో 16,143 మంది రైతు కుటుంబాలకు రూ.165,87,29,511 మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, మంగమ్మ, మల్లేశం, శ్రీహరి, సావిత్రి తమకు రుణమాఫీ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా వాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, జిల్లా లీడ్ మేనేజరు శివరామకృష్ణ, జిల్లా సహకార అధికారి నాగమణి, అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల బలోపేతం విషయమై నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు హాజరయ్యారు.



## లక్షన్నరలోపు రుణమాఫీ పొందుతున్న రైతుల నమూనా

మొదటి పేజీ తరువాయి...



రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర శాసనసభ నుండి రూ.1.50లక్షలలోపు బ్యాంకు రుణాలు ఉన్న రైతుల రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయాదిత్య భవన్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## దూది వెంకటపురం గ్రామాన్ని సందర్శించిన కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం





**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామములో 5 రోజులపాటు కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అమలు తీరుపై అధ్యానంలో భాగంగా మంగళవారం ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల గురించి అధ్యయనం చేశారు. క్షేత్రస్థాయిలో పనులను పంచాయతీ కార్యదర్శి గాంధీ, ఎంపీవో ఆవుల కిషన్‌లు చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆవుల కిషన్, గ్రామ ప్రత్యేక అధికారి, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పీఎస్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# గంజాయి ముఠా అరెస్ట్: రిమాండ్

–విక్రయదారులు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు

–వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్‌రాజు



*మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త*

ఏపిలో గంజాయిని కొనుగోలు చేసి మిర్యాలగూడ ప్రాంతంలో విక్రయిస్తున్న గంజాయి ముఠాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లుమిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు. మంగళవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోఅయన వివరాలను వెల్ల డించారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్‌కు సమీపంలో గంజాయి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు ఈనెల 29న అందిన విశ్వసనీయ సమాచారమేరకు దాడులు చేసినట్లు చెప్పారు. ఏపిలోని పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన చల్లా శివనాగరాజు, మంజుల లక్ష్మి, దుర్గారావు, మిర్యాలగూడ పట్టణంలోని గణేష్‌నగర్‌వాసి షేక్ సమీర్, తరుణ్, మండలంలోని జంకుతండా జంగాలకాలనీకి చెందిన సిరిపాటి రవీందర్, అంజనేయులు, అవంతీపురం గ్రామానికి చెందిన చెలిమండ్ల సుభాష్,శివాజీ, కిష్టాపురం గ్రామానికి చెందిన మీసాల ప్రవీణ్, దామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన ధీరావత్ ఉపేందర్, బీహార్ రాష్ట్రానికి చెందిన లాలూకుమార్‌తో పాటు మరో వ్యక్తితో కలిసి 13మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన శివనాగరాజు, మంజుల లక్ష్మి, దుర్గారావు, ఒరిస్సా లోగంజాయిని కొనుగోలు చేసి మిర్యాలగూడ ప్రాంత యువతకు విక్రయిస్తున్నారు. అ గంజాయిలో కొంత వారు వాడుకొని చిన్న ప్యాకెట్లుగా మార్చి మరికొందరికి అమ్ముతున్నట్లు తేలిందన్నారు. నిందితుల నుండి 1.95 కిలోల ఎండు గంజాయి. 5 సెల్‌ఫోన్లు, రూ.3500ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.26వేల ఉంటుందన్నారు. 13మందిలో 9మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపగా నలుగురు కీలక నింధితులు పరారీలో ఉన్నట్లు చెప్పారు. గంజాయిపై పూర్తిస్థాయిఫోకస్ పెట్టినట్లు చెప్పారు. గంజాయి రవాణ, విక్రయదారులు పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన శిక్షలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్‌సిఐ వీరబాబు, ఎస్‌ఐలు నరేష్‌కుమార్, ఇరుగు రవి, ఎఎస్‌ఐ యాదగిరి, కానిస్టేబుల్ కొమ్ము రవి, సిబ్బంది బంటు రమణలున్నారు.

## సీనియర్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ నిరసన

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జీ కోర్టును ఏర్పాటు చేయాలని కోరుతూ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు మంగళవారం నాటికి 8వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అద్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు, కక్షి దారులకు మెరుగైన సేవలు అందుతాయని, జిఒ నెం. 50ను వెంటనే రద్దు చేయాలన్నారు. అధికారులు వెంటనే ఆ దిశగా పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కోశాధికారి పడమటి జైపాల్‌రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, అల్లి స్వాతి, జంపాల శ్రీశైలం, పూర్వ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహారెడ్డి,



సీనియర్ నాయ్యవాధులు ముత్యాల సత్తిరెడ్డి, కానుగుల వెంకటయ్య, పాల పరమేష్, సహాక కార్యదర్శి జిల్లా రమేష్, తడక మోహన్, నాగరాజు, ఎస్సార్ భిక్షపతి, భిక్షమయ్య, గంగదేవి రవీందర్, ఆకిటి రంగారెడ్డి, దేశబోయిన శ్రీశైలం, ఎండి.ఖయ్యూం పాషా, డి.శ్రీశైలం, సత్యనారాయణ, జ్యోతి, భరత్, శంకర్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయు ముందంజ

*హాలియా, ప్రభాతవార్త, జూలై 30:*



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయు సంఘం ముందంజలో ఉన్నదని సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణి కుమార్ అన్నారు. మంగళవారం పీఆర్‌టీయు టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని హాలియాలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నిర్వ హించారు ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు స్పెషల్ టీచర్లను రెగ్యులర్ చేయించడం, స్పెషల్ క్యాజువల్ లీవులు ఇప్పించడంలో, చైల్డ్ కేర్ లీవ్, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ వంటి సమస్యలను ప్రభుత్వంలో సాను కూలంగా ఉంటూ పరిష్కరించగలుగుతున్నామన్నారు. కార్యక్రమంలో అను ముల మండల అధ్యక్ష, కార్యదర్శులు చెన్ను వెంకట్‌రెడ్డి మంచికంటి మధు, కేజీబీవీ ఎస్‌వో హైమావతి, చింతల వెంకటేశ్వర్లు, మందా సైదులురావు గౌతమ్, సక్రునాయక్, పాంపాటి అరవింద్, అహ్మద్, నోవా, లోక్‌నాథ్, నల్లబోతు వెంకన్న, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్ధినీ, విద్యార్థులకు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేసన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సమకూర్చిన నోటు పుస్తకాలును పంపిణీ చేశారు. మహానీయుల చిత్ర పటాలు, అంగన్‌శాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిసాటి ఉపేందర్‌రెడ్డి, తగరం వెంకటేశం, పిల్లి శ్రీనివాస్, ముద్దం పర్వతాలు, గడ్డం శంకరయ్య, అనిల్, శ్రీకాంత్, ప్రవీణ్, రాకేష్, బాబు, సన్నిరెడ్డి తదితరులున్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 30 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురంలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సం.రంలో బిపిసి, ఎంపిసి గ్రూపుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి.భిక్షమయ్య తెలిపారు. ఆకస్తి గల విద్యార్థులు తమకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని ఆయన కోరారు.

## దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

*నడిగూడెం,జూలై30,ప్రభాతవార్త :*

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. ఉద్యోగ నియామకాలల్లో శారీరక దివ్యాంగుల రోస్టర్ 10లోపు దక్కించాలని, దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయవద్దని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక సంవత్సరం చివరిలో నిధులు విడుదల చేయడం ద్వారా లబ్ధిదారులు నష్టపోతున్నారని, దివ్యాంగుల పెన్షన్ నిధులను సక్రమంగా వినియోగించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది దివ్యాంగులు సమస్యల పరిష్కారానికై ఆందోళనలు చేపడుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## పాము కాటుకు గురైన వ్యక్తి మృతి

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని గోరు పరిశ్రమలో కార్మికునిగా పనిచేస్తున్న జార్కండ్ రాష్ట్రంలోని రాంచీకి చెందిన సుజిత్ మహాలీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. లక్ష్మీనర్సింహా వెంచర్‌లో గంగదాసు సంగం ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఆదివారం ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో విష పురుగు కాటేసింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆస ్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు సిఐ అశోక్‌రెడ్డి తెలిపారు. లేబర్ కాంట్రాక్టర్ గుండెపురం వెంటకేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఉరేసుని యువకుడు ఆత్మహత్య

*చౌటుప్పల్, జూలై 30 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన ఓ యువకుడు అనుమానా స్పదంగా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తంగడపల్లికి చెందిన బోలమోని సంజీవ(19) గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు. ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కల్లు గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి సత్తయ్య గౌడ్ 55 సంవత్సరాలు ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి మొకు జారి క్రింద పడగా తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భువనగిరికి తీసుకెళ్లగా అక్కడ డాక్టర్లు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించారు. వెంటనే అతడిని నాగోల్ సుప్రజా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అతని కుటుంబానికి ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయ రాములు, సొసైటీ అధ్యక్షుడు గాజుల బాలరాజు, సంఘం జిల్లా నాయకులు తండా పాండురంగయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు లోడే ఉప్పలయ్య, సొసైటీ కార్యదర్శి వంగాల స్వామి, సభ్యులు గడ్డం వెంకటయ్య, రుద్రబోయిన మల్లేషా, గాధగాని బోలగాని సత్తమ్మ, వంగాల చంద్రమౌళి, దూడల కొమరయ్య, లోడే మల్లేశా, సీసా ఇస్తారి తదితరులు జిల్లా ఎక్సైజ్ అధికారులను కోరారు.

## స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

*బీబీనగర్, జూలై 30 ప్రభాతవార్త*



బీబీనగర్ లోని పోచమ్మ గుడి సమీపంలో స్కూటర్–స్కూల్ బస్సు ఢీకున్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచంపల్లికి చెందిన బడుగు నర్సింహా(60) బీబీనగర్‌కు వచ్చి వెల్తున్న సమయంలో పోచమ్మ గుడి సమీపంలోకి వచ్చిన సమయంలో ఎదురుగా వచ్చిన స్కూల్ బస్సు టిఎస్05 యుబి 6133 అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెల్తున్న నర్సింహా తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు బడుగు నవీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# కార్మికులను ముందస్తు అరెస్ట్

మునగాల ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సంఘం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ ధర్నాకు పోకుండా అడ్డుపడి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేయించడం ఖండిస్తున్నామని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో హైదరాబాద్ ధర్నా పిలుపులో భాగంగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్టులు చేయడం, నిర్భంధించడం సరియైనది కాదని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా జాప్యం చెయ్యాలని చేస్తుందని, అన్స



వెయ్యాలని, చూస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు ఎల్.నాగార్జున, ధారా రవి, సిహెచ్.వెంకటేష్, రాజేష్, రేణుక, ఉదయమా, నాగలక్ష్మి, బిక్షం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

కోదాడ ప్రభాతవార్త:



పేద ప్రజల గోడు పట్టని నరేంద్ర మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ విధానాలతో ప్రజలు నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్లాడుతున్నారని, ధనిక వర్గాల చేతుల్లో భారత దేశ భవిష్యత్తును పెడుతున్న నరేంద్ర మోడీ భారత దేశ ప్రజలకు అచ్చే దిన్ అని నినాదించి ఇవాళ దేశ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలను యావత్ భారతదేశం ఖండించి దేశ ప్రజలంతా ఒకటై బీజేపీ నరేంద్ర మోడీ విధానాలపైన సమరశీల పోరాటాలు సమర్థం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కానంరగెస్ ఆరు నెతలల తిరగకముందే ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు పరచడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని హనుమంతరావు, బద్దం కృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, డివిజన్ కార్యదర్శులు ఉపతల శ్రీనివాస్, షేక్ నాగుల్‌మీరా అంజమ్మ, ఎస్.కె.రెహమాన్, మోసిన్, కే.సతీష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌కు సాగర్ ఎడమ కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలి

: ఉడుం కృష్ణ

**మునగాల ప్రభాతవార్త:** కృష్ణ బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులు నిండి దిగువకు నీటిని విడుదల చేస్తున్న సందర్భంలో సాగర్ ఎడుమ కాలువ కింద ఉన్న రైతాంగానికి ఖరీఫ్ పంటకు తక్షణమే నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద ఉన్న రైతుల పొలాలని ఎండబెట్టి ఈ జిల్లా మీదుగా ఖమ్మం జిల్లాకు నీటిని తరలించటం చాలా అన్యాయమని, ఈ జిల్లా వాసులు కోటి ఆశలతో ఖరీఫ్ సీజన్ సాగుకు ఎదురుచూస్తున్నారని, ప్రజాఎక్టులోకి పైన ప్రవాహం



వస్తున్నందున శ్రీశైలం నుండి సాగర్‌కు నీటిని వదులుతున్నందున ఈ జిల్లా ప్రజలకు ఎడమ కాలువ ద్వారా నీటిని తక్షణమే విడుదల చేయాలని అధికారులను కోరారు. నీటిని తక్షణమే విడుదల చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా రైతు రుణమాఫీ కూడా అర్హులైన రైతులకు చాలామందికి అర్హుల జాబితాలో పేరు లేనందున అధికారులు స్పందించి అర్హులైన రైతులందరికీ తక్షణమే రుణమాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున నేటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసా కింద రూ.15వేల తక్షణమే రైతుల ఖాతాలోకి పెట్టుబడి సహాయంగా అందించాలని కోరారు.

# మండల ఫాస్టర్స్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం,జూలై30,ప్రభాతవార్త :



మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మండలంలోని వల్లాపురం గ్రామంలో సియోను ప్రార్థన మందిరంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ నియోజకవర్గ ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా.జే.సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ జోసఫ్, కోర్ కమిటీ చైర్మన్ డా.కే.శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. ఎన్నికైన వారికి ధృవ పత్రాలను అందజేశారు. మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కోశాధికారిగా జాన్‌మార్క్, ఉపాధ్యక్షుడు సుధాకర్, జాయింట్ సెక్రటరి సామ్యూల్, గౌరవ అధ్యక్షుడు సీ.హెచ్.రాణి, ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా లాజర్, ప్రేమ్‌సాగర్, కో.ఆర్డినేటర్‌గా రాము, పీటర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఫాస్టర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం లోని ఆయా మండలాల ఫాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నడిగూడెం,జూలై30,ప్రభాతవార్త :

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైంది కాదని మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. మంగళవారం హైద్రాబాద్ వెళ్తుండగా .. నడిగూడెం పోలీసులు గ్రామపంచాయతీ కార్మికులను అరెస్టు చేసి వ్యక్తిగత పూజికతుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ .. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీసును క్రమబద్ధీకరించాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 మల్టీపర్పస్ విధానాన్ని తీసుకొచ్చేందుకు దోహద పడినందున రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. రూ.5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వేతనాలను రూ.25వేలకు పెంచాలన్నారు. మరణించిన గ్రామపంచాయతీ కార్మికులకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు సీ.హెచ్.నాగరాజు, సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు మల్లెల వెంకన్న, గ్రామపంచాయతీ కార్మికులు అనిల్, కమలాకర్, రామకృష్ణ, వెంకన్న, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



# తల సేమియా చిన్నారులకు రక్తదానం

కోదాడ ప్రభాతవార్త:



తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏజీపీ సంపేట సుధాకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కొమరబండలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. యువత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు. ఈ శిబిరంలో 35 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏజీపీగా నియామకమైన సుధాకర్ గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ వైస్ చైర్మన్ ముత్తయ్య, జై భీమ్ యూత్ అధ్యక్షుడు విఖిల్, నవీన్, ఉషన్, నవీన్, సచిన్, అనిల్, అరవింద్, చరణ్, లక్ష్మణ్, రాము, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలో రుణమాఫీ సొమ్ము

నడిగూడెం,జూలై30,ప్రభాతవార్త :

రెండవ విడత రుణమాఫీ కార్యక్రమానికి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ అయ్యింది. వ్యవసాయ శాఖ అధికారులు జాబితా లను తయారు చేసి బ్యాంకర్లకు పంపడంతో రైతుల ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమ అయ్యింది. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం అయిన నేపథ్యంలో రుణమాఫీ జరగడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రెట్టింపు ఉత్సాహంతో వానాకాలం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. మొదటి విడతగా రూ.1లక్ష రుణమాఫీ జరగగా, రెండవ విడతలో రూ.1.5 లక్షల వరకు రుణమాఫీ జరిగినట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరిందని, కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. స్వీట్లు పంపిణీ చేసి రుణమాఫీ పట్ల హర్షం ప్రకటించారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ ప్రభాతవార్త:



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం కొరకు దాత కొల్లు వీరయ్య, పద్మావతి వారి కుమారుడు సీతారామయ్య, దేవి మానసలతో పాటు నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, వీరేపల్లి రామారావు, బ్యాటరీ దారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కడుపులో 8కిలోల కణతి

తొలగించిన సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు



**దేవరకొండ, జులై 30, ప్రభాతవార్త:** కడుపునొప్పి ఆయాసంతో బాదపడుతున్న ఓ గిరిజన మహిళకు పట్టణంలోని సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేసి 8కిలోల కణితిని తొలగించారు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం మాన్య తండాకు చెందిన నేనావత్ పద్మ (40) గత కొన్నేళ్ళుగా కడుపు నొప్పితో పాటు ఆయాసంతో బాధ పడుతుంది. ఆమెను తమ భర్త కోటేశ్వర్‌రావు రెండు రోజుల క్రితం దేవరకొండ పట్టణంలో ఉన్న సాయి వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రికి పరీక్షల నిమిత్తం తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. మంగవారం పద్మకు డాక్టర్ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఆంజనేయులు, వేణుగోపాల్‌లు శస్త్రచికిత్స చేసి 8కిలోల కణితిని విజయవంతంగా తొలగించినట్లు వైద్య బృందం తెలిపారు. బాధితురాలు బంధువులు వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ వైద్య బృందం చంద్రకళ, మోతిలాల్, రాంబాబు నాయక్, సౌజన్య, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అహంకరిత వైఖరి నశించాలి

- నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే
- జిల్లాను ఫ్లోరైడ్ రహితంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డిదే
- బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు



**దేవరకొండ, జులై 30, ప్రభాతవార్త:** కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అహంకరిత వైఖరి నశించాలని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. సోమవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపుమేరకు మంగళవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అని అన్నారు. జిల్లాను ఫ్లోరైడ్ రహితగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిదే అని ఆయన గుర్తుచేశారు. గత 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లాకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆయన తెలిపారు. కేవలం 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడపడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు బిఆర్ఎస్ పార్టీ నాయకులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, యువజన విబాగం పట్టణ అధ్యక్షులు పొట్ట మధు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా, సత్తార్, నల్లగాసు సత్యనారాయణ, చంద్రమౌళి, నజీర్, ఆదరపు హరికృష్ణ, సబావత్‌నరహరి, బాబా, ఎస్‌కె. మైబెల్లి,షేక్ జామిర్, తరి గోవర్ధన్, అందుగుల సైదులు, పెద్దులు, సన్నీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయుటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

*పెద్దవూర, జూలై 30 (ప్రభాతవార్త):*



పెద్దవూర మండలంలో మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను జిల్లా అధ్యక్షులు డీవీఎస్ ఫణికుమార్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్‌టీయు సాధిం చిన విజయాలను, చేస్తున్న కృషిని ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. సీపీఎస్ రద్దు గురించి, హెల్త్‌కార్డ్స్, పీఆర్‌సీ గురించి చేస్తున్న కృషిని వివరించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయుల నుండి సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ పెద్దవూర జీహెచ్‌ఎం తరి రాములు, పెద్దవూర మండల అధ్యక్షులు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, మండల అసోసియేట్ అధ్యక్షులు రూపా, రిటైర్డ్ ఉపాధ్యాయులు మాజీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం.జాన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సక్కు, వి.వెంకటేశ్వర్ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎం.దేవేందర్, ఈ.పాపిరెడ్డి, జిల్లా కార్యదర్శి మారెం రవీందర్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, ఎం.శంకర్, కాసం శ్రీను, సీఆర్‌పీ వెంకటయ్య పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

: ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ



**కొండమల్లేపల్లి, జూలై 30:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్‌ఎఫ్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో స్కాలర్‌షిఫ్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ దాదాపు రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత విద్య చదవలేక చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చయేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో దినేష్, ఆంజనేయులు, రాజు, రోహిత్, అరవింద్, మహేష్, చరణ్ తదితరులు ఉన్నారు.

# అక్రమ పట్టాను నిలిపి వేయాలి

*మద్దిరాల, జూలై 30 ప్రభాతవార్త:*

అక్రమ పట్టాను నిలిపివేయాలని బాధిత రైతు నాగెల్లి విజయ్ శేఖర్ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 341ఆ1లో ఉండబడిన 5ఎకరాల22గుంటల భూమిని పట్టాదారు పుస్తకం నెంబర్ టి2910000329 ఖాతా నెంబర్ 664లో మాకు తెలియకుండానే హద్దులు పాతి మా తాతల నాటి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తిని మా సోదరులు నాగెల్లి అరుణ్‌కుమార్, నాగెల్లి శ్రీను తుంగతుర్తి గ్రామానికి చెందిన మచ్చ శ్యాంకుమార్‌కు అతనికి అమ్మి వారి సహకారంతో అక్రమంగా పట్టా చేసుకొని మట్టి పోస్తుండగా మేము మందలించగా మాదే భూమి అనడంతో మేము హైకోర్టును అశ్రయించి మా భూమి మీద స్టే తెచ్చుకొని వచ్చాము. అట్టి భూమిపై రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ భూమి పట్టా చేసుకున్న వ్యక్తిపై ఉన్న అక్రమ పట్టాను తొలగించి మాకు న్యాయం చేయగలరని కోరారు. తహసీల్దార్ అమిన్‌సింగ్ వివరణ కోరగా 2018 సంవత్సరంలో సబ్ రిజిస్టార్ ఆఫీసులో ఆ భూమి పట్టా అయిందని దాని ఆధారంగా 2022నాలా పర్మిషన్ ఇవ్వడం జరిగింది. సర్వేయర్ రామ నరస్రయ్య మంగళవారం సర్వే చేయించి అధికారులకు నివేదికను అందిస్తామని తెలిపారు. బాధితులు నాగెల్లి అరుణ్ కుమార్, నాగెల్లి శ్రీనును వివరణ అడగగా మా భూమిని మేము అమ్ముకున్నాం కావాలని మా సోదరుడు నాగెల్లి విజయ్ తశేఖర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.



# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

*దేవరకొండ, జులై 30, ప్రభాతవార్త:*

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను మంగళవారం ఉదయం పోలీసులు పట్టుకున్నారు. సిఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాటికొల్ వాగు నుంచి కొండమల్లేపల్లి పట్టణానికి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# ఉరుమడ్లలో గొర్రెలు, పొట్టేళ్ళు అపహరణ

*చిట్యాల రూరల్,జులై 30,ప్రభాతవార్త:*

గొర్ల దొడ్డిలో కట్టేసిన 14 గొర్రెలు,పొట్టేళ్ళను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకపోయిన సంఘటన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జాల యాదయ్య, జాలి లింగయ్య, జాల శ్రీను, జాల నర్సింహ్మలకు చెందిన గొర్రెలు, పొట్టేలను రోజూ మాదిరిగానే మేతకు తీసుకెళ్ళి తిరిగి సాయంత్రం ఆగ్రామ శివారులోని గొర్రెల దొడ్డిలో మందను కట్టేసి ఇంటికి వెళ్ళారు. మంగళవారం ఉదయం వెళ్ళి చూసేసరికి ఆయా దొడ్డిలలోని పద్నాలుగు గొర్రెలు, పొట్టేళ్ళు కన్పించలేదు. దీంతో ఆయా గొర్రెలు, పొట్టేళ్ళు గుర్తు తెలియని వ్యక్తులు అపహరణకు గురైనట్లు గుర్తించారు. వెంటనే చిట్యాల పోలీసులకు సమాచారం తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2లక్షలు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. దొంగలను గుర్తించి తగిన న్యాయం చేయాలని బాధితులు పోలీసులను కోరుతున్నారు. గత ఐదు రోజుల క్రితం జాల నర్సింహ్మకు చెందిన నాలుగుగొర్రె పొట్టేళ్లను దొంగలు అపహరించుకు పోయినట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్న పోలీసులు

*తుర్కపల్లి (ప్రభాతవార్త):*




తుర్కపల్లి మండల కేంద్రంలో గజ్వేల్ భవనగిరి ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లపై ప్రమాద హెచ్చరికలు, రేడియం స్టిక్కర్లు లేనందున చాలా ప్రమాదకరంగా ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ తక్కుద్దిన్ స్పందించి రోడ్డు భద్రత అధికారులతో సంప్రదించి స్పీడ్ బ్రేకర్లపైన రేడియం స్టిక్కర్లు వేయించారు. రహదారిపై స్పీడ్ బ్రేకర్లపై ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేశారు. పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండే చర్యలు తీసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# త్రిఫ్ట్ పథకానికి వెంటనే నిధులు విడుదల చేయాలి

-తహసిల్దార్‌కి వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*



త్రిఫ్ట్ పథకానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాజాపేట నేత కార్మికులు మంగళవారం తహసిల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస పవర్లూమ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీశైలం, కృషి మ్యాక్స్ సొసైటీ ఉపాధ్యక్షులు చుంచు నారాయణ, పొట్ట బత్తిని నరహరి, ఆడెపు శేఖర్, సకినాల ఉపేందర్, ఎక్కల దేవి శ్రీరాములు, సామల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

*నల్లగొండ అర్బన్, జూలై 30,(ప్రభాతవార్త*

కుల గణన చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని తదితర 14 డిమాండ్లతో ఆగస్టు 6,7 వ తేదీలలో నిర్వహించ తలపెట్టిన చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను నల్లగొండ గడియారం సెంటర్లో పూలే విగ్రహం దగ్గర మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లా డుతూ దేశవ్యాప్త కులగనన చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పియాలని తదితర 14 డిమాండ్లతో ఆగస్టు 67వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా నుండి బీసీ బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం



చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునస ప్రసన్నకుమార్, బెస్త సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు ,మల్లెబోయిన సతీష్ యాదవ్, వీరభద్ర,నాగరాజు గౌడ్, తండూరి రమేష్ ,తట్టు యాదగిరి, చెరుపల్లి సదానంద,కృష్ణ పగిళ్ల, భరత్‌కుమార్, సింగం రమేష్‌యాదవ్, కంభంపాటి శంకరదుర్గ, తిరుపతిగౌడ్, క్రాంతి కర్నాటి, మత్స్యగిరి సంగిశెట్టి సురేష్, మోదల శ్రీనివాస్ యాదవ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థిగా ఎంపిక చేయాలంటూ జాన్ బాబు వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మామిడిగళ్ల జాన్ బాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని కోరుతూ ఆల్ ఇండియా జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇన్చార్జ్ కెసి వేణుగోపాల్, దీప మున్షిదాస్‌లను కోరారు. ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ ఇద్దరు పార్టీ పెద్దలకు వినతిపత్రం అందించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా 40 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీతో మమేకమైన సంబంధం ఉన్న తనను నియమించాలని కోరినట్లు చెప్పారు. వారు సానుకూలంగా స్పందించినట్లు జాన్ బాబు వివరించారు.

# కమ్యూనిటీ భోజనశాల ప్రారంభం

*కట్టంగూర్, జూలై 30,(ప్రభాతవార్త*



పిఎం పోషన్ మార్గదర్శకాలు, రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూరులో విద్యార్థిని విద్యార్థులకు తిథి భోజనం కమ్యూనిటీ లంచ్‌ను?? ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బేకరీ ఫుడ్స్ ప్రాసెసింగ్ ఫూడ్స్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో మంచి పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందించాలని పిల్లలు తినే ఆహారంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కమ్యూనిటీ లంచ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఈ రోజున విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుల సహకారంతో చికెన్ క్రీ ఆయిల్ రైస్ భోజనం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దాతల సహాయంతో చేయ చేయవలసి ఉందని దాతలు ముందుకు వస్తే ప్రతి నెల ఈ కార్యక్రమాన్ని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మేడి శంకరయ్య మృతికి మాజీ జడ్పీటిసి మాద సంతాపం

*కట్టంగూర్, జూలై 30,(ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన మేడి శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించి వారిలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్, మర్రి రాజరత్నం, ఐతగోని సైదులు, అంబేద్కర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

*కోదాడ ప్రభాతవార్త:*

లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్ట రీత్య నేరమని, హెవీ లైసెన్స్ కానీ బ్యాడ్జీ కలిగి ఉన్న డ్రైవర్లు మాత్రమే డ్రైవింగ్ చేయాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, రాత్రి వేళ డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు తగినంత విరామం తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎరగని రామయ్య, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వం కాంగ్రెస్

*నడిగూడెం ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంఏ తప్పదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తూ మరోసారి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, మాజీ జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘాల చైర్పర్సన్ బాణాల కవిత నాగరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ శాసనసభ్యులు ఎన్.పద్మావతి నాయకత్వంలో కోదాడ నియోజకవర్గ రైతులందరికీ గడువులోగా ఏకకాలంలో రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని, తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ఆమె అభివర్ణించారు.

# నార్కట్‌పల్లి ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి మండల నూతన ఎస్సైఆ క్రాంతి కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న ఎస్సై అంతిరెడ్డి బదిలీ పై వెళ్ళగా క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నాయకులు, పౌరులు అందరూ సహకరించాలని,అసాంఘీక శక్తులను అరికట్టడానికి పూర్తిగా ప్రయత్నిస్తానని అన్నారు.

# డిపిఇడి, బిపిఇడి ఫలితాల విడుదల

*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన డిప్లమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మరియు బ్యాచిలర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నాల్గో సెమిస్టర్ రెగ్యులర్, మూడు సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ ఫలితాలను మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి విడుదల చేశారు.డిపిఇడి లో 62 శాతం , బిపిఇడిలో 83.4 శాతం ఉత్తీర్ణత సాధించారని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓ ఎస్‌డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, అడిషనల్ కంట్రోలర్లు డా॥లక్ష్మీ ప్రభ, డి.సంధ్యారాణిలు పాల్గొన్నారు.



# తమ డిమాండ్లను తీర్చాలని పంచాయితీ సిబ్బంది ధర్నా

*నార్కట్‌పల్లి, జూలై 30 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరికి నిరసన తెలిపారు. తమ న్యాయపరమైన డిమాండ్లను తర్చాలని కోరుతూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులు ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.నార్కట్‌పల్లి మండల గ్రామ పంచాయితీ కార్మికులు కూడా కార్యక్రమంలో పాల్గొని తమ డిమాండ్లను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జిఓ ఎం ఎస్ 51 ను రద్దు చేయాలని, బిల్ కలెక్టర్ కారోబార్లను అసిస్టెంట్ జూనియర్ కార్యదర్శులుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని, భీమా సౌకర్యాము, ఐఎస్‌యు సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం హర్షణీయం - శ్రీనివాస్ రెడ్డి

**నార్కట్‌పల్లి, జులై 30 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పూర్తిగా అందించడానికి ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం పౌష్టికాహార దివస్‌ను పాఠశాలల్లో పాటించి వాటిల్లో సమాజాన్ని కూడా భాగస్వాములను చేయడం ఎంతో హర్షణీయమని మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో పౌష్టికాహారాన్ని తయారుచేయించి విద్యార్థులకు వడ్డించే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు తమ జీవితాలలో ముఖ్యమైన రోజులలో పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహార వితరణ చేసి వారికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జాతీయ శైవాగమ సదస్సు



నార్కట్‌పల్లి, జులై 30 ప్రభాతవార్త

హిదుత్వం, పౌరోహిత్యం, అర్చన విధి విధానాలు, మహోత్సవ భేదాలు, పవిత్రోత్సవ వివరణ , దీక్ష వైశిష్ట్యం వంటి అనేక అంశాలపై కూలంకశంగా విశ్లేషణ ద్వారా అనుభజ్ఞులైన పండితులు అనేక అంశాలపై పేపర్ ప్రెజెంటేషన్ చేశారు వివిధ అంశాలలో నిష్ణాతులైన పండితులు మరియు పురోహితులు.గత మూడు రోజులుగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో నిర్వహించిన శ్రీ జాతీయ శైవాగమ సదస్సు ముగింపు సందర్భంగా పలువురు పండితులు తమ పరిజ్ఞానాన్ని , అవలంబించవలసిన అచారాలను వివిరించారు.స్వీకరించవలసిన ప్రాయశ్చిత్తాలు, ప్రతిష్ట భేదాలు, జీర్ణోద్దరణ ఆవశ్యకత వంటి పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు సాగినవి.ఈ సందర్భంగా పలువురు పండితులు శాస్త్ర చర్చిత ఆచారాలను తప్పక పాటించాలని పిలుపునిచ్చారు.అనంతరం సదస్సులో పాల్గొన్న పండితులకు విధ్వాంసులకు సన్మాన కార్యక్రమాన్ని చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, ఐద్వా పండితులు నిర్వహించారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ అధికారి , చెర్వుగట్టు దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, ఆలయ ఆచార్య, అర్చక, పాచక, పరిచారికలు, వివిధ శాస్త్రాలలో నిష్ణాతులు పండితులు పుల్లేటికుర్తి శర్మ, ఐలూరి జై కిషోర్, మామిళ్ళపల్లి మృత్యుంజయ ప్రసాద్, నాగలింగం హరిహర, గూడూరు మోహన్ శర్మ, అల్లవరం సుబ్రహ్మణ్య దీక్షిత్ ఆనందం, స్వామి శత శివం, తమిళనాడు నుండి డా॥టి.ఎస్.షణ్ముఖ శివాచార్య, ఐద్వా పండితులు, యువ శైవాగమ పండితులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దేశానికే ఆదర్శం

– వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి



**చిట్యాల రూరల్, జులై 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ హామీ నిలబెట్టుకున్నదని, ఈపథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం లక్షన్నర రూపాయల రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామం రైతు వేదికలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు అద్దెల లింగారెడ్డి, కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, చెరుకుపల్లి సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి హరీష్‌రావు క్షమాపణ చెప్పాలి

చిట్యాల రూరల్, జులై 30, ప్రభాతవార్త:



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చిన్నకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్ అన్నారు. హరీష్‌రావు తక్షణమే మంత్రి కోమటిరెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మలిదశ రాష్ట్ర సాధన ఉద్యమంలో మంత్రి పదవిని త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మంత్ర కోమటిరెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేశారని గుర్తుచేశారు. అలాంటి నేతను పట్టుకొని హాఫ్ నాలెడ్జ్ అనడం సిగ్గుచేటు అని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్మికుల ముందస్తు అరెస్టు విచారకరం

చిట్యాల, జులై 30, ప్రభాతవార్త:



తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం విచారకరమని సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు జిట్ట నగేష్ అన్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళే కార్మికులకు సిపిఎం పూర్తి మద్దతు తెలిపింది. ముందస్తు అరెస్టు నాయకులను పార్టీ నాయకులు అవిశెట్టి శంకరయ్య జిట్టా సరోజలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ మండల కార్యదర్శి మంకాల బాలమ్మ, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు పోషబోయిన సైదమ్మ, మంకాల పద్మ, జయమ్మ, సునీత, శైలజ, లింగస్వామి, గణేష్, యాదయ్య, రమేష్ జంగయ్యలు ఉన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

నార్కట్‌పల్లి, జులై 30 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ కార్మికులు, ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం జరగాల్సిన చలో హైద్రాబాదు కార్యక్రమాన్ని అడ్డుకుని పోలీసులు ముందస్తుగా నాయకుల్ని అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని మేధావులు విద్యావంతులు ప్రజలు అర్రకమ అరెస్టులను ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు.సిఐటియు నాయకులను మంగళవారం తెల్లవారుజామున స్థానిక పోలీసులు అరెస్టు చేయడం పై ఆయన స్పదించి ఇది సరై నిర్ణయం కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల వివక్ష చూపకుండా వారికి రావలసిన హక్కులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఒక వైపు ధర్నా చౌక్‌ను ప్రారంభించడం మరో వైపు నిరసన చేయొద్దని అరెస్టులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.కార్మికులకు సకాలంలో వేతనాలు అందించి వారి హక్కులను కాపాడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అక్రమ అరెస్టులు తమ పోరాటాలని ఆపలేవని స్పష్టం చేశారు.

# ధ్వజస్తంభం పునర్ నిర్మించాలని తహాశీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**చిట్యాల, జులై 30, ప్రభాతవార్త:** మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ధ్వజస్తంభం గత మే నెలలో కురిసిన భారీ వర్షాలకు ఈదురు గాలులకు కూలి పోయినది. దానిని పునర్ నిర్మించాలని కోరుతూ సిపిఎం పార్టీ రూరల్ మండల కమిటి సభ్యులు కత్తుల లింగస్వామి, కత్తుల యాదయ్య, రత్నం యాదయ్యలతో కలిసి స్థానిక డిప్యూటి తహశీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి దేవాలయ స్తంబాన్ని పునర్‌నిర్మించాలని డిమాండ్ చేశారు.






# లక్షన్నర వరకు రుణాలు మాఫీ ప్రారంభం

కేతేపల్లి, జులై 30, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం లక్షన్నర రూపాయల రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని కేతేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా గ్రామాల రైతులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. కేతేపల్లి మండల పరిధిలో లక్షన్నర లోపు రుణం ఉన్న రైతులు 1174 మంది ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో కేతేపల్లి క్లస్టర్ ఏఈఓ బాలరాజ్, ఎంపిఓ నాగలక్ష్మి, విద్యుత్‌శాఖ ఏఈ గ్రబియల్, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తు అరెస్టు

కేతేపల్లి, జులై 30,ప్రభాతవార్త:



కేతేపల్లిలో ఆశా, గ్రామపంచాయతీ కార్మికుల ఛలో హైదరాబాద్ సందర్భంగా ముందస్తు అరెస్టు చేసి నిర్భందించారు. అయిన వారు పోలీస్ స్టేషన్‌లోనే కార్మికుల సంఘాల నాయకులు ఆదిమల్ల సుదీర్, గండమల్ల ఆశీర్వాదం, ఎడాకుల కోటయ్య, మందాసు సైదులు, కోట లక్ష్మి, మట్టి సునీత పద్మ మంజులు నిరసన వ్యక్తం చేశారు.

# వినియోగ వస్తువులపై విద్యార్థులకు అవగాహన

నార్కట్‌పల్లి, జులై 30 ప్రభాతవార్త

వినియోగదారులు వస్తువులపై పూర్తి స్థాయి అవగాహనతో కల్తీ సరుకులను గుర్తించి వాటి పట్ల జాగరూకతతో వస్తువులను కొనుగోలు చేయాలని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు విద్యార్ధులకు అవగాహన కల్పించారు.మంగళవారం నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వినియోగదారులు హక్కులు బాధ్యతలు, వినియోగదారు వస్తువుల ప్రమాణాల వంటి విషయాలపై అవగాహన కల్పించి అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకాలను అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సభ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

**యువత మత్తులో పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు**
**-మత్తు పదార్థులకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలు సాకారం చేయండి**
**-కొండమల్లేపల్లి సీఐ దనంజయ్య గౌడ్,ఎస్ఐ నర్సింహులు**

పెద్దఅడిశర్లపల్లి,జూలై30,ప్రభాతవార్త:




మత్తు పదార్థల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొండమల్లేపల్లి సీఐ దనంజయ్యగౌడ్, గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు అన్నారు,మంగళవారం నాడు మండలంలోని ఆదర్శపాఠశాల విద్యార్థులతో గంజాయి,గుట్కా వాటిపైన అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు,యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి



మార్గాలను ఎంచుకున్నపుడే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు,గ్రామాలలో ప్రభుత్వం నిషేదించిన గుడుంబా,గుట్కా,గంజాయి వంటివి ఎవరైన విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,కావున ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించడంతో పాటు వాటి వలన జరిగే అనార్థలను,నష్టాలను తెలియజేయలని అ న్నారు.పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు,విద్యార్థుల మత్తు పదార్థులకు దూరంగా ఉండి తల్లి దండ్రులు కన్న కలలను సాకార ం చేయాలన్నారు,ఉపాధ్యాయుల సలహాలు,సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని వారు సూచించారు, నేటి యువత భవిష్యత్తే నేడు దేశ భవిష్యత్తు అని అన్నారు,కావున విద్యార్థులు బాల్య దశ నుంచే మంచి మార్గాలను ఎంచుకొని ఉన్నతమైన శిఖరాలను సాధించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల విద్య అధికారి తరి రాములు, పాఠశాల ప్రదా నోద్యా యుల ు,మల్లేష్‌యాదవ్,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# మార్కెట్‌లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలి

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గంలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా పేరొందిన మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌ని ఆకస్మికంగా సందర్శించి మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం మార్కెట్ అధికారులతో అక్కడి సదుపాయాలు, వసతులను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మంగళ, శనివారం జరిగే సంతలో పలు ప్రాంతాల నుండి వ్యాపారులు వస్తారని, వారికి తాగు నీరు, నీడ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు.సంత ద్వారా వ్యవసాయ మార్కెట్‌కు అదనపు అదాయం వస్తుందని, అది గమనించి అధికారులు రైతులకు అందిస్తున్న సేవలపైనిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రతి మంగళ, శనివారాల్లో రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, దీనినినివారించేందుకు రూరల్ పోలీసులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సహాయ కార్యదర్శి బాలిశెట్టి మధుబాబుగౌడ్, సూపర్‌వైజర్ శ్రీకాంత్, సిబ్బందిపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అస్తవ్యస్తంగా మరుగుదొడ్లు

**విద్యార్థులకు అత్యవసరమైతే ఇంటికెళ్లాల్సిందే**
**పట్టింపులేని ప్రభుత్వం, అధికారులు**
**ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని,విద్యార్థులు**





పెన్‌పహాడ్,30జూలై,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించాలంటేనే ఆలోచిస్తున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని ఆరోపిస్తున్నారు.ఇప్పటికే ఒక పక్క గురుకుల పాఠశాలలు,మరోపక్క మోడల్ స్కూల్, వీటికి తోడు ప్రైవేటు పాఠశాలలు అధికంగా విస్తరించి ఉండి మాయమాటలతో తల్లిదండ్రులను మభ్యపెట్టి విద్యార్థులను తమ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దూసుకెళుతుండగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కరువై ఉపాధ్యాయులకు తగిన సంఖ్యలో విద్యార్థులు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే స్థితిలో కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయులను పాఠశాలలు పున:ప్రారంభం ముందే పాఠశాలలో చదివించేందుకు బడి బాట ద్వారా విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా కృషి చేస్తుండగా, ఈ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు ,మంచినీటి వసతులు లేకపోవడంతోపాటు మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా మారాయి.దీంతో విద్యార్థులు అత్యవసరమైతే వారివారి ఇండ్లకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది.మండలంలో మొత్తం 52 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, అందులో 44 యుపిఎస్.ఎంపిపిఎస్,8 ఉన్నత పాఠశాలలు కొనసాగుతున్నాయి.వీటిలో మండల వ్యాప్తంగా 2800మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరికి బోధనను అందించేందుకు తగిన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మౌలిక వసతులు కరువయ్యాయి.మన ఊరు మన బడి కార్యక్రమంలో గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ వాటిని పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంవహించి మరుగుదొడ్లను మధ్యలోనే నిలిపివేయడంతో అస్తవ్యస్తంగా మారాయి.ప్రభుత్వ పాఠశాలలపై అధికారుల నిఘా లోపించిందని, అందుకే మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా మారాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలలో బాలికలు,బాలురు,ఉపాధ్యాయులు అత్యవసరమైతే పాఠశాల బయటికి వెళ్లవలసి వస్తోంది,వానాకాలం అయినందున విషసర్పాలు సంచరించే ప్రమాదం పొంచిఉంది.దీంతో విద్యార్థులకు ఎప్పుడు ఏం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.ఇటీవలే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల గుర్తింపులో భాగంగా మొదటివిడతలో 18 పాఠశాలలను గుర్తించి ,వాటిలో లోపాలను సవరించి వాటి నిర్వహణకు వచ్చిన నిధులను ఖర్చు చేవారు. కానీ కొన్ని పాఠశాలల్లో గతంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నీటి వసతులు లేక, తలుపులు బిగించక అస్తవ్యస్తంగా మారాయి. ఇప్పటికైనా మరుగుదొడ్లను ఏర్పాటు చేసి వాటి నిర్వహణకు కావలసిన నీటి వసతిని కల్పించి విద్యార్థుల అవసరాలను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

మఠంపల్లి జూలై 30 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మఠంపల్లి పోలీసులు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మంగళవారం సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై పోలీస్ కళా బృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాకారులు పాటల రూపంలో, నృత్య ప్రదర్శనతో యువత మత్తు మందుకు బానిస కావద్దని, సైబర్ నేరాలకు బలికాకుండా అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ ఆనంద్‌నాయక్ మాట్లాడుతూ సైబర్ నే రాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందు, గుట్కాపై నిషేధం ఉన్నందున ఎవరు వీటి బారిన పడవద్దని, వీటిని సమూలంగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసు కుంటున్నామని, సైబర్ మోసాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు ఏటిఎం కార్డు, బా ్యంకు ఖాతాల వివరాలు ఎవరికీ ఇవ్వవద్దని, ఓటిపి అడిగితే చెప్పవద్దని, యువ త సన్మార్గంలో నడిచేందుకు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని, మొబైల్ యాప్‌లో వచ్చే అనవసరమైన బ్లూ లింక్‌ల ను క్లిక్ చేయవద్దని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్ర మించరాదని, లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్‌వర్డ్‌ను అనుసంధానం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోవిందు, కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డు శోభన్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, గురులింగం, కృష్ణ,చారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 30 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని ద ర్శించుకొని త రిం చారు.ఈ కార్య క్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్ట పల్లి రావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయ ాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# భవిష్యత్తులో మునుగోడు ఎమ్మెల్యే బిజెపి పార్టీ గెలుచుకుంటుంది

..రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి

*చండూరు రూరల్,30జూలై,ప్రభాతవార్త:*

మునుగోడు ప్రాంత అభివృద్ధి సమస్యలను పట్టించుకోని అసమర్థుడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు.మంగళవారం స్థానిక భారతి చంద్ర గార్డెన్స్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన భారతీయ జనతాపార్టీ మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీకి అభివృద్ధితో పని లేదని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు.ఈ ప్రాంతం మీద అవగాహన లేని ఎమ్మెల్యేకి మంత్రి పదవికావాలా అని ఎద్దేవా చేశారు.మండలాల్లో, పట్టణంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ,తనను నమ్మి గెలిపిస్తే అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను,గ్యారెంటీలను మరచి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఆ దిశగా కార్యకర్తలు సంసిద్ధం కావాలని



అన్నారు. గ్రామాలలో వార్డు సభ్యులు,సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపి, జెడ్పీటిసి సొసైటీ చైర్మన్‌లను రిజర్వేషన్‌ల వారిగా అభ్యర్థులను సిద్ధం చేసి కార్యకర్తలు వారి గెలుపుకు కృషి చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయి ప్రజలకు వరకు తీసుకెళ్లి వివరించాలన్నారు.ఈ కార్య క్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, పిన్నింటి నరేందర్‌రెడ్డి,జక్కర్తి లింగస్వామి, రాష్ట్ర ఒబిసి అధికార ప్రతినిధి కోమటి వీరేశం, అసెంబ్లీ కోకన్వీర్ కాసాల జనార్దన్‌రెడ్డి, బోయపల్లి రాజు,జిల్లా అధికార ప్రతినిధి నకరికంటి లింగస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున,జిల్లా నాయకులు ఏనుగు వెంకట్‌రెడ్డి, బొబ్బల మనోహర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసి చెక్కు అందజేత

*చండూరురూరల్,30జూలై,ప్రభాతవార్త:*



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి సహకారంతో మంజూరు అయిన ఎల్వోసి చెక్కును లబ్ధిదారునికి మంగళవారం అందజేశారు.చండూరు మండలంలోగల బంగారిగడ్డ గ్రామానికి చెందిన కొంగల స్వామి కుమారుడు అఖిల్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరారు.చికిత్స కొరకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన 50వేల రూపా యల ఎల్వోసిని బంగారిగడ్డ మాజీ ఎంపిటిసి పల్లె వెంకన్న లబ్ధిదారునికి అందజేశారు.ఎల్వోసికి సహకరించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇరిగి రాజు,సుంకరి శివనారి,బొడ్డు ముత్తయ్య,తలారి నర్సింహ,ఇరిగి నరసింహ,వేముల గణేష్,ఇర్గి రమేష్,ఇరిగి సాల్మన్,ఇరిగి యాదయ్య,జంగం రవి,ఇరిగి జితేందర్ పాల్గొన్నారు.

# స్వర్గపురి వాహనం సమకూర్చాలని వినతి



*చండూరు,30జూలై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీ ప్రజల అవసరార్థం స్వర్గపురి వాహనాన్ని సమకూర్చాలని కోరుతూ చేనేత పరిరక్షణ సేవా సమితి ,చేనేత కార్మిక సంఘం,మార్కండేయ యువజన సంఘం ఆధ్వర్యంలో పలువురు మంగళవారం చండూరు మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.మున్సిపాలిటీ తరుపున వాహనం లేకపోవడంతో చనిపోయినవారిని స్మశానవాటికకు తరలించడానికి ప్రైవేట్ వాహనాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని, దీంతో పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మున్సిపాలిటి తరుపున వాహనాన్ని కొనుగోలు చేయాలని లేదా దాతల సహకారంతో సమకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు.లేకపోతే ప్రైవేట్ స్వర్గపురి వాహనానికి అయ్యే ఖర్చు మున్సిపాలిటీనే భరించాలని కోరారు.బుధవారం జరిగే మున్సిపల్ సమావేశంలో స్వర్గపురి వాహనం ఏర్పాటుపై తప్పక చర్చిస్తామని ఈ సందర్భంగా కమీషనర్ మణికరణ్‌తో పాటు కౌన్సిలర్లు గుంటి వెంకటేశ్వర్లు,అన్నపర్తి శేఖర్‌లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీను, కర్నాటి శ్రీనివాసులు,ఏలె శ్రీను,చెరుపల్లి కృష్ణ,గంజి భిక్షం,తిరందాసు నందు,చెరుపల్లి వెంకన్న, వర్కాల విజయ్,చెరుపల్లి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం,ఉద్యోగ భద్రత కల్పించాలి

..అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

..ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు చంద్రమౌళి

*నాంపల్లి,30జూలై,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు కార్మికులను అక్రమంగా అరెస్టు చేయించడం దారుణమని,అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న జిపి కార్మికులను నాంపల్లి మండలంలో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని,తక్షణమే న్యాయమైన



డిమాండ్ లను పరిష్కరించాలని అన్నారు.ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇచ్చి పనిభారం తగ్గించాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారుల వేధింపులు,అక్రమ తొలగింపులు ఆపాలని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో గ్రామ పంచాయతీ కార్మికులు గాదెపాక మరియమ్మ,ఏదుళ్ల రాములమ్మ, ఏదుళ్ల పార్వతమ్మ, వంగూరి ఈరమ్మ,సులోచన,రవితేజ ఉన్నారు.

# విద్యార్థులు యువత మత్తుకు బానిసలు కావద్దు

..ఎస్ఐ యాదయ్య



*చింతపల్లి,30జూలై,ప్రభాతవార్త:*

డ్రగ్స్ కు అలవాటు పడి యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దని చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య అన్నారు.నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాలమేరకు చింతపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని చింతపల్లి ఎస్ఐ యాదయ్య నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రలోభానికి గురై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులు,యువతకు సూచించారు.డ్రగ్స్ ప్రమాదకరమన్నారు.వాటికి అలవాటుపడి విద్యార్థులు చదువు మానేసి సర్వస్వం కోల్పోతున్నారని,డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు విద్యార్థులు,యువత ముందుకు రావాలన్నారు.డ్రగ్స్ తీసుకోబోమని ప్రతినబూనాలన్నారు. స్కూల్లో విద్యార్థినిలు వేధింపులకు గురైతే నిర్భయంగా 100ను సంప్రదిస్తే సమస్యనుండి బయటపడవచ్చుని ఎస్ఐ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక,ప్రవర్తనపై శ్రద్ధ చూపాలని,వారు మత్తుకు బానిసలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా మండల పరిధిలో ఎవరైనా గంజాయితీసుకున్నట్లు మా దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా రెయిన్‌బో స్కూల్స్

...డైరెక్టర్ ఖాజా నవాజ్


*చింతపల్లి,30జూలై,ప్రభాతవార్త:*



ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా రెయిన్‌బో స్కూల్స్ ముందుంటాయని డైరెక్టర్ ఖాజా నవాజ్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రెయిన్‌బో బెర్నర్స్ లీ ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ హ్యాపీ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ రాజ్‌కుమార్ సావత్,లూయిస్ విన్సెంట్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహించి మాల్ రెయిన్‌బో స్కూల్‌లో ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ, ఒబిసి, వోసి విద్యార్థులకు శనివారం నాడు ఫ్రీ స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించి ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు 7,8 తరగతులకు టెస్ట్ తరువాత గెలు పొందిన విద్యార్థులు 8,9,10 మూడు సంవత్సరాలు ఉచితంగా మా పాఠశాలలో చదివిస్తామని రెయిన్‌బో స్కూల్స్ డైరెక్టర్ ఖాజా నవాజ్ తెలిపారు. వారి వెంట ప్రిన్సిపాల్ వీరేశం,పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని వినతి

*చండూరు,30జూలై,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీకి గ్యాస్ ఏజెన్సీ మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా సివిల్ సప్లై అధికారి రాజ్యలక్ష్మికి బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసినవారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్,రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎంఆర్‌లను పర్మినెంట్ పనిచేయాలని ఎమ్మెల్యేకు వినతి

మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త

ఎన్ఎస్‌పి ఇరిగేషన్‌శాఖలో పనిచేసే ఎన్‌ఎంఆర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించి పర్మినెంట్ చేయాలని యూనియన్(ఐఎన్‌టియుసి)జిల్లా ప్రధానకార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అధ్వర్యంలో ఎన్‌ఎంఆర్‌లు మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్)కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎన్ఎస్‌పిలో ఎన్‌ఎంఆర్‌లుగా పనిచేస్తున్నామని, తమ ఉద్యోగాలను పర్మినెంట్‌చేసి అదుకోవాలన్నారు. రిటైర్డ్‌మెంట్ తర్వాత మాకు ఎలాంటి బెనిఫిట్స్ రావడం లేదన్నాని, విధి నిర్వహణలో కాలువల వెంటతిరుగుతున్నామని,పనికి తగిన వేతనం అందడం లేదని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమస్యలను జరుగుతున్న అసెంబ్లీ



సమావేశాల్లోప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, ఎన్ఎమ్ఆర్ సంఘం నాయకులు మూర్తుజా, వెంకటేశ్వర్లు,రాములు, మహేబాలి, నాగేశ్వర్‌రావు, గోవింద్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త



పర్యావరణహితం కొరకు ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటండి..ఎ ాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని 25వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు. అనంతరం పట్టణంలోని 25వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జానకీరామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్అర్ అదేశానుసారం ప్లాస్టిక్‌ను నిషేదించండి..పర్యావరణాన్నికాపాడండి అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బిఎల్‌అర్‌ను అదర్శంగా తీసుకొని 48వ వార్డుల్లో ప్రతి కౌన్సిలర్, పార్టీ ఇంచార్జిలు అందరూకృషి చేసి ఇంటికి ఒక మొక్కను నాటినట్లయితే పర్యావరణాన్ని కాపాడి పారిశుద్ధ్యన్ని నిర్మూలించవచ్చునన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని మన రాష్ట్రంలో119 నియోజకవర్గాల్లో ప్రథమ స్థానంలో ఉంచి ఎమ్మెల్యే అశయాన్ని సాధించాలన్నారు.

# ఎంపివోగా సుధీర్

త్రిపురారం,30జూలై,ప్రభాతవార్త:



మండల పంచాయతీ అధికారిగా నారాబత్తోజు సుధీర్ కుమార్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా జనగామ జిల్లా స్టేషన ఘనపూర్ నుండి బదిలీపై వచ్చారు.ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఎంపివో విధులు నిర్వహిస్తున్న కోడిరెక్క రాజేందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రభుత్వ నిబంధనల మేరకు పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారందరికీ చేరేలా కృషి చేస్తానన్నారు.అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయనను అభినందించారు.

# 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి

## పిఆర్‌టియు టిఎస్

త్రిపురారం,30జూలై,ప్రభాతవార్త:



010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ రెడ్డి అన్నారు. సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలలతోపాటు బదిలీలు, ఉద్యోగన్నతి సంఘం పోరాట ఫలితంగానే సాధించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం చెల్లింపుతో మెరుగైన వేతన సవరణతోపాటు ప్రతి పాఠశాలకు ఉచిత విద్యుత్‌ను అందించి స్కావెంజర్లను నియమించాలని అన్నారు.కెజిబివిలలో మినిమం టైం స్కెల్ ఇవ్వాలని అదేవిదంగా కేర్ టేకర్లను నియమించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమావత్ రవి నాయక్,సంఘం సీనియర్ నాయకులు సర్నాల వెంకన్న యాదవ్,పులిజాల విష్ణుకుమార్, వెంకట్,శ్రీనివాస్,కపురా వెంకటేశ్వర్లు,సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# నేతలను పరామర్శించిన బూడిద బిక్షమయ్య గౌడ్

గుండాల ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వేద్య సేవలు పొందుతున్న పలువురు బీఆర్ఎస్ నేతలను మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. మంగళవారం ఆయన మండలంఓలని వెల్మజాల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదం గురై, వైద్య సేవలు పొందుతన్న సింగిల్ విండో డైరెక్టర్ సంఘీ బాల కొమురయ్యను పరామర్శించారు. అలాగే ఇదే గ్రామంలో సీనియర్ నాయకులైన బాలమల్లు తల్లి ఇటీవల చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్బంగా బాధిత కుటుంబాలకు బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదం గురైన పొట్టపాక యాదయ్యను పరామర్శించి బిక్షమయ్య గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు.రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్, ను బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి సుధాకర్, శ్రీనివాస్, అన్నెపర్తి బిక్షం, శురాములు, నాగరాజునిమ్మల మాధవరెడ్డి, బెల్లం సంజీవ, సింగారం పాండు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూరంతో వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, విశేష అర్చనలు, గుడి సే వలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టిరాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ముస్లీంల సహకారం అందించాలి

మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ముస్లీం మైనార్టీలు భాగస్వాములు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) కోరారు. మంగళవారం పట్టణంలోని సీతారాంపురం చిన్న మసీద్లో ముస్లీం మత పెద్దలతో సమావేమై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకోసం చేపట్టిన నేను నా మిర్యాలగూడలో మైనార్టీల భాగస్వామ్యం పెంచాలని ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు తమవంతు అవగాహన పెంచాలనికోరారు. స్పందిన వారు అగస్టు 11న ఈద్గా పరిసరాల్లో 2వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, కౌన్సిలర్లు జాని, సలీం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్, పార్టీ ఇంచార్జి అబ్దుల్లా, సలీం, ఖలీల్‌దాబా చైర్మన్ ఎండి ముర్తుజా, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదొద్దీన్, ఎండి అస్లాం, ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మ కుటుంబానికి అర్థిక సహాయం

## 28వ వార్డు ఇంచార్జి బిక్షంయాదవ్

మిర్యాలగూడ, జూలై 30 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 28వ వార్డుకు చెందిన డోనావత్ వెంకమ్మ జొన్నరొట్టెలు చేస్తూ జీవనం సాగిస్తుందని, అమె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా మంగళవారం రూ.3వేల అర్థిక సహాయంతో పాటు 25కిలో బియ్యాన్ని అ వార్డు బిఅర్ఎస్ పార్టీ ఇంచార్జి గంగుల బిక్షయాదవ్‌మహేశ్వరిలు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సొంత ఖర్చులతో మంచినీటి ట్యాంకర్ ద్వారా మంచినీళ్లు అందించడంతో పాటు పలు కుటుంబాలకు తనవంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. వెంకమ్మ అరోగ్యంగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అయన వెంట మహేష్, పవన్, అశోక్, అనీఫ్, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

## ఎస్ఐ పెరిక రవీందర్

పెన్‌పహాడ్,30జూలై,(ప్రభాతవార్త):

మానవ అక్రమ రవాణా చేయడం నేరమని,అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పెరిక రవీందర్ అన్నారు.మంగళవారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఆశ్రమ బాలికల విద్యాలయంలో సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా,ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్నారు. విద్యార్థులను బెదిరించడం,బలవంతం చేయడం,అసభ్యంగా ప్రవర్తించడం ,అపహరించడం,అక్రమ రవాణాకు ప్రేరేపించడం చేస్తే చట్టప్రకారం నేరమని, అలాంటప్పుడు చైల్డ్ టోల్‌ఫ్రీ నెంబర్,100,1098,112ను సంప్రదించాలని కోరారు.ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు వగ్గు సోమన్న మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చేయడం ఘోరమైన నేరమని,దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.పిల్లలను అక్రమ రవాణా



చేయడం,వ్యభిచార వృత్తుల్లోకి దించడం చట్టపరమైన నేరమని పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలన్నారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు,ఎంఈఓ నకిరేకంటి రవి,ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు,ఏపిఎం అజయ్,ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కళావతి,హెచ్ఈఓ సునంద,హెల్త్ సూపర్వైజర్ అనీప,సిఆర్‌పిఎఫ్ డివిజన్ కన్వీనర్ గజ్జెల ధర్మారెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు అన్నదానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని జిప్సి అనాధాశ్రమంలో గరిడేపల్లి ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ మనుమడు సునావత్ ప్రద్యుమ్నరామ్ అన్నప్రాసన సందర్భంగా విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చత్రునాయక్ మాట్లాడుతూ అనాధ పిల్లలను ఆదరిస్తున్న జిప్సి హాస్టల్ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. పట్టణంలోని ప్రముఖులు ఇలాంటి విద్యార్థులకు సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లమల్కాపురం మాజీ సర్పంచ్ బాణోతు వెంకటేశ్వర్లు, ప్రద్యుమ్నరామ్ తల్లిదండ్రులు, నాయనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ముడెం కోటిరెడ్డి మృతికి సంతాపం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది ముడెం కోటిరెడ్డి (48) మృతిపట్ల హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నాయకులు మంగళవారం తీవ్ర సంతాపం తెలియజేస్తూ కోటిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దివంగత కోటిరెడ్డి గత కొంతకాలంగా మానసిక సమస్యతో బాధపడుతూ అనారోగ్యంపాలై మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని బార్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య తదితర న్యాయవాదులు ఉన్నారు.

## ప్రభుత్వ గిరిజన హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కరించాలి

### -కలెక్టర్‌కు వినతి పత్రం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షులు అజ్మీర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గిరిజన ప్రభుత్వ బాల, బాలికల హాస్టల్స్‌లో ఉన్న ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్, ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు నాయక్, ఉపాధ్యక్షులు బానోత్ శంకర్ నాయక్, అశోక్, బాల్య నాయక్, బిచ్చ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత పాఠశాలలో కమ్యూనిటి ఇన్‌వాల్వ్‌మెంట్ డే

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 30 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శిక్ష-సప్తాహ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటి ఇన్‌వాల్వ్‌మెంట్ డేను పురస్కరించుకొని పట్టణానికిచెందిన స్వాతి బిల్డర్స్ చైర్మన్ గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మిత్రులు యడ్లపల్లి వెంకటేశ్వర్లు పాల్గొని పాఠశాల అభివృద్ధి గురించి హెచ్ఎం లతీఫ్‌ని అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కోరమాండల్ కంపెనీ రూ.16 లక్షల ఆర్థిక సహాయంతో పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైడ్ పనితీరును పరిశీలించి అనంతరం తమ వంతుగా రూ.5 వేలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీచర్ శైలజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల కార్మికుల అరెస్టు హేయమైన చర్య

పెన్‌పహాడ్,30జూలై,(ప్రభాతవార్త):



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లో నిరసన తెలియజేయడానికి వెళుతున్న కార్మికులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని జిపి కార్మికుల మండల అధ్యక్షులు రణపంగ వెంకటయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలనుండి హైద్రాబాద్‌కు తరలి వెళుతున్న కార్మికులను పోలీసులు నార్కెట్‌పల్లి వద్ద అడ్డుకుని అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు.కారోబార్‌లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.అరెస్టు అయినవారిలో జిపి కార్మికులు గుగ్గిళ్ల ఏడుకొండలు,,మామిడి నారాయణ,మాతంగి సైదులు,సిలువేరు సైదులు,ఒగ్గు మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట వార్త

# రుణమాఫీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ సంఘమిత్ర

మోతె,30జూలై,(ప్రభాతవార్త):



రైతులు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు.మంగళవారం రెండో విడత వ్యవసాయ రుణమాఫీ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు,అధికారులు పాల్గొన్నారు.వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందని,రైతులు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. రెండో విడతలో ప్రభుత్వం లక్షన్నర వ్యవసాయ రుణమాఫీ చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరిసింగ్ నాయక్,ఎఈఓలు మౌనిక,కార్తీక,రైతులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్

పెన్‌పహాడ్,30జూలై,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన 2లక్షల రుణమాఫీలో భాగంగా గత 15 రోజుల క్రితం లక్ష రూపాయలలోపు మొదటి విడతలో మాఫీ చేయగా,మంగళవారం రెండో విడతలో లక్షన్నర లోపు రైతులకు రుణమాఫీ అందించేందుకు సన్నద్ధం అయ్యింది.ఈ రుణమాఫీపై స్థానిక రైతువేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ విసిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు స్పష్టతను అందించగా, రైతులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతు భరోసా ప్రభుత్వంగా నిలిచిపోతుందన్నారు.మూడో విడత రుణమాఫీని ఆగష్టు 15లోపు చేపడతామని,2లక్షల లోపు రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ అందుతుందని తెలిపారు.ఈరుణమాఫీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు సంధ్యారాణి, మనోజ్ ,నాయకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా శక్తివంతులుగా తీర్చిదిద్దాల్సిందే

## జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:
మహిళలను ఆర్థికంగా శక్తివంతులు చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యక్రమంపై సంబంధిత శాఖలైన గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, నాబార్డ్, లీడ్ బ్యాంకు, పశు, మత్స్య, వ్యవసాయ, స్త్రీనిధి, పరిశ్రమలు, విజయ డైరీ తదితర శాఖల అధికారులు, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్యల ప్రతినిధులతో జరిగిన సమన్వయ సమావేశంలో ప్రణాళిక రూపకల్పన, అమలుపై సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, అడిషనల్ డిఆర్‌డిఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా




అధికారులు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శులు సంతోష, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# కాచారంలో ముడుపు కట్టిన కాంగ్రెస్ నేతలు

ఆలేరు ప్రభాతవార్త:
ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ దాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి భువనగిరికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల శివ నాగేందర్ ఆధ్వర్యంలో ఆషాఢ మాసం చివరి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ముడుపు కట్టారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రముఖ హాస్యనటుడు, సినీ నిర్మాత గౌరిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్న కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సామా ప్రశాంతి, ప్రముఖ సామాజిక సేవకురాలు ఎస్ఎల్‌పి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లక్ష్మీ ప్రసన్న, భువనగిరి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆకుల రమేష్, ప్రధాన కార్యదర్శి బెజ్జాల మహేష్, కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పాత్రికేయులు చింతకింది వెంకటేశ్వర్లు లతా దంపతులను డాక్టర్ వంగపల్లి



అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండకి చెందిన అడ్డగుల్ల రాములు భారతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు అడ్డగుళ్ళ శ్రీనివాస్ సత్యవతి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చైతన్య సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి ప్రభాతవార్త:
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఆదేశాలు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత సూచనలు, న్యాయ సేవ అధికార సంస్థ సర్క్యులర్ కార్యాచరణ ప్రకారం భువనగిరి కోర్టు ప్రాంగణములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సఖి కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో వరకట్న నిషేధం, గృహ హింస చట్టం, మహిళా చట్టపరమైన హక్కుల సాధికారత, మహిళా సంక్షేమ పథకాలు అంశాలపై చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి న్యాయ సహాయ కేంద్రం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.శంకర్ వరకట్న నిషేధ చట్టం, గృహ హింస చట్టాలపై అవగాహన కల్పించి చట్టాలను అమలు చేయుటలో ప్రతీ పౌరుడు బాధ్యత వహించాలని, సఖి కంఏద్రం, సంఘ సేవా సంస్థలు దీనికై కృషి చేస్తుందన్నారు. ఎన్‌జిఓ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ.. మహిళా సాధికారత నెరవేర్చటములో తమ సంస్థ అంకిత భావంతో కృషి చేస్తుందన్నారు.




న్యాయ సేవ అధికార సమన్వయముతో న్యాయ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సఖి అడ్మిన్ లావణ్య మాట్లాడుతూ.. సఖి కేంద్రం మహిళలకు సేవలు అందించడములో ప్రభావవంతంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సుమలత, మహిళలు పాల్గొన్నారు.

# న్యాయసేవాధికార సమితి ద్వారా సార్ప్, సఖి అవగాహన సదస్సు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
సార్ప్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవాధికార సమితి ద్వారా డాక్టర్ ప్రమీల ప్రెసిడెంట్ అధ్యక్షతన జిల్లా సమన్వయ సమావేశం మంగళవారం సఖి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముందు డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ వి.మాధవిలత మాట్లాడుతూ.. గృహహింసకు గురైన పేద మహిళలు, పిల్లలు నేరుగా న్యాయ సేవాధికార సమితిని ఉపయోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా డిఫెన్స్ కమిటీ న్యాయవాది జైపాల్ రెడ్డి, జిల్లా చీఫ్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ జి.శంకర్ మాట్లాడుతూ.. బాధితులైన పేదవారు 18 సంవత్సరాల లోపు పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్స్ న్యాయ సహాయాన్ని ఎలా పొందవచ్చు అనే విషయాన్ని ఈ సమావేశానికి వచ్చిన గ్రామస్థాయి గృహహింస చట్టం కమిటీ మెంబర్స్‌కి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 15100 అవసరమైనప్పుడు బాధితులు ఉపయోగించుకోవచ్చని వివరించారు. ఈ




సమావేశంలో సఖి సీఏ లావణ్య, అడ్వకేట్ సుమలత, సార్ప్ సంస్థ సిబ్బంది శ్రీనివాసరావు, వరలక్ష్మి, స్వరూప, శోభ, కృష్ణవేణి, సరిత, కవిత, రమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# నవాబుపేట రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందించాలి

గుండాల ప్రభాతవార్త:



అసంపూర్తిగా ఆగిపోయిన నవాబుపేట రిజర్వాయర్ కాలవలను పూర్తి చేసి ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగానికి సకాలంలో సాగునీటి వనరులను విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గుండాల మండలంలోని నవాబుపేట రిజర్వాయర్ నుండి దేవాదుల కాలువ ద్వారా నీరు విడుదల చేసి కుంటలు, చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు గుర్రం మోహన్ రెడ్డి, గూడెపు వెంకటయ్య, ఉప్పుల కొమరయ్య, బద్దుల శ్రీను, స్వామి, బక్కయ్య, ఏసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## -ప్రోగ్రాం ఆఫీసర్ సాయి శోభ

గుండాల ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రోగ్రాం అధికారిని సాయి శోభ అన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి మంగళవారం పిహెచ్‌సికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది సమన్వయంతో ముందుకు పోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడిటి డాక్టర్ వీణ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైమావతి, సిబ్బంది సత్యవతి, సుజాత, కరుణ, అన్నపూర్ణ, రాజు, రవి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యలపై మహిళ సమాఖ్య ఉద్యమించాలి

### తెలంగాణ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన



నేరేడుచర్ల జూలై 30 ప్రభాతవార్త

మహిళల సమస్యలపై మహిళ సమాఖ్య ఉద్యమించాలని తెలంగాణ మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్ల సిపిఐ ప్రజా భవన్‌లో జరిగిన సూర్యాపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రవ్యాప_ంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ మహిళ సమాఖ్య బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా అన్ని బూర్జువా పార్టీలుతాయిలాలు ప్రకటించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చా్చక ప్రజలను మరిచిపోవడం పరిపాటి అయిందని విమర్శించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా అనేక వరాలు ప్రకటించిందని కానీ అమలుచేయడంలో తాత్సారం జరుగుతుందని, ముఖ్యంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ పథకం అరకొరగానే అమలు జరుగుతుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకం కూడా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని, పెళ్లయిన ప్రతి మహిళకు రూ.2500 పథకం ఇంత వరకు అమలుకు నోచుకోలేదని అనేక పథకాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటన్నింటిని సాధించుకునేందుకు మహిళ సమాఖ్యకృషి చేయాలని కోరారు. సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూరా ్యపేట జిల్లాలో తెలంగాణ మహిళ సమాఖ్య బలోపేతానికి తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళ ఉద్యోగులైనఅంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన వర్కర్స్ అలాగే ఇతర సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు జీవిత భద్రతకై ఉద్యమాలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి ఉప్పతల కోటమ్మ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళ సమాఖ్య నాయకురాలు పశ్య పిచ్చమ్మ, సాతూరు అలివేలు, యల్లావుల ఉమ, రెమిడాలజయసుధ, బీమిశెట్టి పద ్మ, సుందరి పద్మ, రావిరాల భ్రమరాంబ, నూతనగంటి నర్స మ్మలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి

నేరేడుచర్ల జూలై 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష ్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక పద్మావతినగర్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా దోచుకోవడం పనిగా పాలన సాగిందన్నారు.నియోజకవర్గంలో పారిశ్రామిక వ్యక్తులకు అధిక ప్రియారిటీ ఇచ్చి మహా సిమెంట్‌ను పెంచి పోషించి అక ్కడ ప్రజలు ఇబ్బందిపడేలా చేశాడని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల్లో రోడ్లు, డ్రైనేజీ వసతి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల దుమ్ము, ధూళిచెడు వాసనతో వాతావరణం కాలుష్యమై ప్రజలు అనేక శ్వాసకోశ మరియు లంగ్ క్యాన్స ర్‌లాంటి రోగాల బారిన పడుతున్నారన్నారు. నియోజకవర్గ శాసన సభ్య లు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశ్రమల నుంచి పర్యావరణం కాపాడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లను,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ ్యద్ హుస్సేన్, పిఓఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, రజాక్, వినయ్, షాకీర్, కోదాడ రాములు, దేవయ్య, అజీమ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 ప్రభాతవార్త



నాగార్జునసాగర్ జలాశయం నుంచి ఎడమ కాలువ రైతులను ఆదుకునేందుకు వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సంఘం సమావేశం హుజూర్‌నగర్‌లో నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి సాగర్‌కు భారీగా నీటి విడుదల జరుగుతున్నందున రైతుల సాగు అవసరాల కోసం సాగర్ నీరు విడుదల చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఈ సందర్భంగా కోరారు. ఉమ్మడి జిల్లాలో మిర్యాలగూడ, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల తదితర ప్రాంతాల రైతులకు సాగర్ నీరే ఆధారమని అన్నారు. గత సంవ త్సరం వర్షా, వేసవి కాలంలో సాగు నీరు సక్రమంగా అందక పొలాలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నీటి విడుదల సక్రమంగాచేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పాశం వెంకటనారాయణ, పోసనబోయిన హుస్సేన్, రేపాకుల మురళి, పాశం వీరబాబు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 30 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి మంగళవారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనాలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బిట్టు గౌతమ్‌రెడ్డి సత్యశ్రీ దంపతులు, కూన్‌రెడ్డి మీనారెడ్డి దంపతులు, కోదాటి వెంకటనారాయణరావు దంపతులు, మంచాల శ్రీధర్ దం పతులకు ఆలయ కమిటీవారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీ ష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, అంతటి నాగేందర్‌రావు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, ఆలయ సిబ్బంది, అధిక సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# రైతు బీమాకు దరఖాస్తులు అందజేయాలి

మేళ్లచెరువు జూలై 30 ప్రభాతవార్త

స్థానిక మండల వ ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండలస్థాయి రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలో గల రైతులు రైతు బీమా పథకం పొందుటకు అగస్ట్ 5వ తేదిలోపులో స్థానిక ఉప వ్యవసాయాధికారులకు, వ్యవసాయశాఖ సిబ ్బందికి, వ్యవసాయ కార్యాలయంలోగానీ తప్పకుండా దరఖస్తులు అందజేయాలని కోరారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తక ం, ఆధార్‌కార్డు, నా మినీ ఆధార్‌కార్డుల జిరాక్స్‌లను దరఖాస్తు ఫారంకు జత చేయాలని తెలిపారు. గతంలో రైతు బీమా పథకానికి దరఖాస్తు చేయనివారు ఈ మద్య కాలంలో కొత్తగా భూములు కొన్నవారు, పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందినవారు, 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాల వయసు గల రైతులు రైతు బీమా పథకం పొందుటకు వెంటనే దరఖాస్తులను వ్యవసాయశాఖ సిబ్బందికి అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ రెవిన్యూ డివిజన్ డిఏవోగా ఎన్.రాజేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ రెవిన్యూ డివి జనల ్ కార్యాలయ డిఏవోగా ఎన్.రాజ ేందర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయంలో పని చేస్తున్న కాశీ నారాయణమే 31న రిటైర్డ్ అ య్యారు. అప్పటి నుంచి ఇంఛార్జ్ డిఏవోగా డి.టి లావణ్య వ్యవహరించారు. ఆమె ఇటీవల బదిలీలలో సూర్యాపేటకు ఎలక్షన్ డిటిగా బదిలీ అయ్యారు. నాగర్ కరూ ్నల్ డిఏవోగా పని చేస్తున్న ఎన్.రాజేందర్‌రెడ్డి హుజూర్‌నగర్ బదిలీపై వచ్చారు. కార్యాలయ సిబ్బంది డిటి చల్లా శ్రీనివాస్, సీనియర్ అసి స్టెంట్ మ ంత్రిప్రగడ అప్పారావు, నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అప్పగింత

నేరేడుచర్ల జూలై 30 ప్రభాతవార్త



ఇరువురు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను వెతికి పట్టుకొని మంగళవారం యజమానులకు అందజేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణానికి చెందిన వేమునూరు పున్నమాచారి, మండలంలోని ఫత్తేపురం గ్రామానికిచెందిన ఆరె సైదులు నెలరోజుల క్రితం సెల్ ఫోన్లను పోగొట్టుకున్నట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐ ఆర్ అప్లికేషన్ సహాయంతో రెండు మొబైల్‌లను కనిపెట్టి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తిరుమలగిరి ప్రభాతవార్త:

ప్రస్తుత సీజన్‌లో గ్రామీణ ప్రాంత ప్రజలు, విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత ఉండాలని ఏఎన్ఎం సంధ్యారాణి చెప్పారు. మంగళవారం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తాటిపాముల ఉన్నత పాఠశాలలో సీజనల్‌గా వచ్చే వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈగలు, దోమలు ప్రబలకుండా ఇంటి చుట్టుపక్కల ఇంటి ఆవరణలో పరిశుభ్రమైన వాతావరణం ఉంచుకోవాలని, నిల్వఉండే నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు



టి.ప్రభాకర్, కె.సీత, ఎం.లింగయ్య, కె.సంతోష్‌కుమార్, ఎన్.బాలకిషన్, ఎన్.వెంకన్న, పి.వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలి

### -కార్మికులకు పరికరాల పంపిణీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పురపాలక సంఘ పరిధిలో మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించుటకు గాను మంగళవారం కార్మికులకు తోపుడు పండ్లు, రిక్షాలు, పారలు, జబ్బులు, చీపుర్లు, కొడవళ్ళు, కత్తులు, గడ్డపారాలు, మొదలగునవి సుమారు రూ.10లక్షలతో కొనుగోలు చేసిన పరికరాలను చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. శానిటేషన్‌లో ఎటువంటి అంతరాయం కలగకుండా కార్మికులకు అన్ని



వసతులను కల్పిస్తున్నామని, పట్టణ ప్రజలకకు మెరుగైన పారిశుద్ధ్యం అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినం కార్యక్రమంలో అధికారులు విధిగా హాజరుకావాలి

### -సురుపంగ శివలింగం

మోటకొండూర్,ప్రభాతవార్త:



మోటకొండూర్ ప్రతీనెల చివరి పనిదినం రోజున ప్రతీ మండలంలో ఒక గ్రామంలోని దళిత, గిరిజన కాలనీల్లో నిర్వహించే పౌర హక్కుల దినం కార్యక్రమంలో అధికారులు విధిగా హాజరుకావాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగ శివలింగం అన్నారు. ఈ సమావేశాల్లో ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, విద్యుత్తు, విద్యా, వైద్య, పం చాయతీరాజ్, సాంఘీక, సంక్షేమ, ఉపాధి హామీ, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొనవలసి హక్కుల దినం ఉద్దేశం నెరవేరడం లేదన్నారు. అధికారులందరూ హాజరు కావాలని కోరారు.

## వలిగొండ - నాగారం మీదుగా చౌట్టుపల్‌కు రహదారి బంద్

వలిగొండ ప్రభాతవార్త:




వలిగొండ మండల కేంద్రం నుండి నాగారం మీదుగా 69వ జాతీయ రహదారి చౌటుప్పల్ రహదారి 2 రోజులు బంద్. నాగారం గ్రామ శివారులోని రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ ఆధ్వర్యంలో మరమత్తు పనులు చేస్తున్నందున 2 రోజులు ఈ రహదారి బంద్ చేయడం జరిగింది. చౌటుప్పల్‌కు వెళ్లాలి అనుకున్న వాహనదారులు చిట్యాల మీదుగా వెళ్లాలి. చౌటుప్పల్ నుండి వలిగొండకు రావలసిన వాహనదారులు సంగెం గ్రామం మీదుగా బొల్లెపల్లి మీదుగా రావలసి ఉన్నది. ప్రయాణికులు సహకరించాలని రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని పులిగిల్ల మదిర గ్రామం గొలిగూడంకు చెందిన పడమటి అంజమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన చెక్‌ను మంగళవారం బాధితురాలి భర్త బుచ్చిరెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, గొలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు, కొంతం తిరుమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాసర్ల నర్సింహా రెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, రాచమల్ల తిరుపతి, పులిపలుపుల రాములు, మైసొళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అమలు తీరుపై అధ్యయనం



తుర్కపల్లి ప్రభాతవార్త:

కేంద్రా, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అమలు తీరుపై మంగళవారం కేంద్ర ప్రభుత్వ సెక్రటేరియట్ అధికారులు తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల గురించి వాటిని వివరించారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. అనంతరం ధర్మారంలో ఏఎస్టీ టీం రూరల్ వాటర్ అవెన్యూ ప్లాంటేషన్, అర్టికల్చర్, సెరిగ్రేషన్ షెడ్, వైకుంఠధామము, క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో నరసయ్య, ఈసీలు, సీసీఎస్‌లు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## గ్రామపంచాయతీ సిబ్బంది ముందస్తు అరెస్టు

నాగారం 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ నెల 31న అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా మంగళవారం నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామపంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ముందస్తు అరెస్టు చేసినట్లు ఏఎస్ఐ వెంకటరాములు తెలిపారు. అరెస్టయిన వారిలో గ్రామపంచాయతీ సిబ్బంది మండల ప్రధాన కార్యదర్శి నాగాచారి, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి మల్లయ్య, ఈదుల యాదగిరి, మైనర్ సతీష్, వడ్డె యాదగిరి, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ సమావేశం

### -బుధవారం బస్టాండ్‌లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని విజ్ఞప్తి

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి బస్ డిపో నిర్మాణం కోసం పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలు పాల్గొని తిరుమలగిరిలో బస్టాండ్ ఏర్పాటు కోసం బుధవారం ఉదయం 9 గంటలకు బస్ డిపో నిర్మాణం కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నందున పార్టీలకు అతీతంగా ప్రజలంతా మమేకమై తిరుమలగిరి బస్ డిపో నిర్మాణాననిఇన సాధించుకోవడం కోసం మనమంతా ఐక్యం కావలసిన అవసరమున్నదని, ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అందరూ హాజరై మీ సలహా సూచనలు ఇచ్చి బస్ డిపో నిర్మాణం కోసం జరిగే కృషిలో పాలుపంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని నిర్మాణ కమిటీ సభ్యులు, జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య యాదవ్ కోరారు.

## ఉత్తమ గ్రామపంచాయతీ ఎంపికలో పాత్ర వహించిన కార్యదర్శికి ఘన సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రేణిగుంట గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది అనేక అవార్డులను సంపాదించి పెట్టి బదిలీపై వెళుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి బిర్రు పవన్ కుమార్‌ను సోమవారం ఘన ంగా సత్కరించి అభిన ందనలు, కృతజ్ఞతలు తెలిపి వీడ్కోలు తెలిపారు. మాజీ సర్పంచ్ భాగ్యమ్మ నర్సి రెడ్డి, గ్రామ పెద్దలు పలువురు ప్రముఖులు, ప్రజలు నవీన్ కుమార్‌ను సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.

# సరయూనదిలో జనగామ జిల్లావాసి గల్లంతు

**- పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్ యజమాని కూతురు**

**- పుణ్యనది స్నానాలకోసం వెళ్లిన కుటుంబం**

**- లక్ష్మణ్‌ఘాట్ వద్ద ప్రమాదం**

**- ఇంతవరకూ తెలియని బాలిక ఆచూకి**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అయోధ్యలో సరయూ నది ఘాట్‌వద్ద జరిగిన ప్రమాదంలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ఓ బాలిక వరదనీటిలో కొట్టుకపోయిన సంఘటన సోమవారం ఉదయం నెలకొంది. బాదిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జనగామ పట్టణంలోని గీతానగర్ వాసులైన తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు రెండురోజుల క్రితం అయోధ్యలోని రామమందిరం తోపాటు స్థానికంగా ఉండే ఆలయాలను సందర్శించేందుకు వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8గంటలకు సరయూ నది లక్ష్మణ్‌ఘాట్‌కు వెళ్లారు. ఓంసాయి ఫంక్షన్‌హాల్ యజమాని తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు, భారీ వర్షాల నేపథ్యంలో పైన నుంచి ఒక్కసారిగా వరద నీటిని వదలడంతో ఘాట్‌పైకి వరద దూసుకవచ్చిందని దీంతో వీరిలోని ఐదురుగు నీటిలో పడిపోగా నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని, తేజస్వీని అనే బాలికమాత్రం వరదనీటిలో కొట్టుకపోయిందని తెలిపారు. నిన్న ఉదయం నుంచి ఎంత వెతికినా బాలిక తేజస్వీని ఆచూకి తెలియలేదన్నారు. ఈవిషయమై




కేంద్రమంత్రి బండి సంజయ్‌తో బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి తెలియచేయగా వెంటనే స్పందించి అధికారులకు, యుపీసీఎం కార్యాలయంలో ఈవిషయమై చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ బాలిక తండ్రి తాళ్లపల్లి నాగరాజును ఫోన్‌లో పరామర్శించి యుపీ అధికారులను తక్షణమే గాలింపు చర్యలు చేపట్టి సహాయం చేయాల్సిందిగా కోరినట్లు తెలియచేశారు. కాగా, బాలిక గల్లంతై 24గంటలు గడుస్తున్నా ఇంకా బాలిక ఆచూకి తెలియకపోవడంతో కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు ఇప్పటికీ లక్ష్మణ్ ఘాట్ వద్దే ఉండిపోయారు.

# వెదురుతో వెయ్యి ఉపయోగాలు

**-బ్యాంబు సాగు రైతులకు ప్రొత్సాహక రాయితీలు**

**-జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న**

*మహబూబాబాద్,జూలై30,ప్రభాతవార్త*





బ్యాంబు(వెదురు)సాగుతో వెయ్యి ఉపయోగాలు ఉన్నాయని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వెదురు సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రొత్సాహక రాయితీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో 23జాతులకు చెందిన 136రకాలైనా దేశీయ, విదేశి వెదురు రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇది ఆకురాల్చు, సతత హరిత మొక్కగా ప్రసిద్ధి అన్నారు. ఈ మొక్క ఒక లీటరు నీటిని తీసుకొని 6.6గ్రాముల కలప ఇస్తుందన్నారు. వెదురు సాగుతో కులవృత్తులకు సైతం ఎంతో మేలు జరుగుతుందన్నారు.

**-వెదురు సాగు వలన లాభాలు:**



వెదురు సాగు వలన అన్ని రకాల నిర్మాణ రంగాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యమ్నాయంగా వెదురుతో వెయ్యి రకాల పరికరాలు తయారు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చన్నారు. వెదురు కలపను నౌకాశ్రాయంలో, ఇస్రో శాటిలైట్ ప్రయోగాలలోను దీనిని వాడుతారన్నారు. ఐదవ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరానికి రైతుకు ఎకరాకు 35నుండి 40టన్నుల దిగుబడి వస్తుందన్నారు. దీని ద్వారా 20వేల యూనిట్ల విద్యుత్, 3వేల కిలోల బొగ్గు, 6వేల లీటర్ల ఇథనాల్, 3వేల కేజిల బయోగ్యాస్, 9వేల కేజిల పేపర్, 30వేల కేజిల ఆక్సిజన్, 3వేల కేజిల అగరబత్లిఉ, 6వేల కేజిల ఫర్నిచర్ పొందవచ్చన్నారు. ఈ పంట సాగు ద్వారా భూసారం పెరుగుతుందన్నారు. ఈ వెదరు సాగు ద్వారా భూతా పానికి కారణమైన కార్బన్‌డైఆక్సైడ్‌ను వాతావరణం నుండి తొలగించ వచ్చని తద్వారా మెలైన పర్యావరణ పరిస్థితులు నెలకొంటాయన్నారు.

**-ప్రభుత్వం ద్వారా రైతుకు వచ్చే రాయితీలు:**

వెదరు పంట సాగు ఎకరానికి మొదటి సంవత్సరం రూ.10వేలు, రెండవ సంవత్సరం రూ.6వేలు, మూడవ సంవత్సరం రూ.4వేల చొప్పున మొత్తం రూ.20వేల రాయితీ లభిస్తుందన్నారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తూ అధిక లాభాలు పొందాలని వారు కోరారు. వెదరు సాగుపై ఆసక్తి ఉన్న వారు జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు దరఖాస్తు చేయు విధానంగా అవగాహన కల్పించాలి

**-ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలకు విద్యార్థులు దరఖాస్తు చేయువిధంగా అవగాహన కల్పించాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి దేవరాజన్ తెలిపారు. ఇంటింటా ఇన్నివేషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి రాష్ట్ర ఇన్నివేషన్ సెల్ ఆవిష్కరణలు కోరిన అంశంపై మంగళవారం తన కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను వినియోగించేందుకు ఇదొక చక్కటి అవకాశమని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు సంక్షేమ శాఖల విద్యార్థులు ఆవిష్కరణలు తయారు చేయాలని సూచించారు. ఎలాంటి వయోబేధం లేదని చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మన చుట్టు పక్కల ఉన్నటువంటి సమస్యలని ఇన్నోవేషన్‌గా తీర్చిదిద్దాలనుకునేవారికి ఇదొక చక్కటి అవకాశమని, ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు అంది స్తుందని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై30,ప్రభాతవార్త*



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని జగ్జీవన్‌రావ్ కాలనీ బెస్తబజార్ యుపిఎస్‌సి నందు ఏర్పాటు చేసిన వైద్య శిభిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల చుట్టూప్రక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలన్నారు. మురికి గుంతలలో తిమోపాస్, బ్లీచింగ్ ఫౌడర్ చల్లినట్లు తెలిపారు. వైద్యశిభిరంలో 42మందిని పరీక్షించి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగిందన్నారు. జ్వరం వచ్చిన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాదులను అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, ఏఎన్ఎం పద్మావతి, మమత, ఆశా వర్కర్ జనని, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సమస్యల లోగిళ్లలో నూతన పంచాయతీలు

**-నూతన పంచాయతీల్లో నిధుల కొరతతో ఇబ్బందులు**

**-వసూలు కాని ఇంటిపన్నులు, అరకొర నిధులతో ప్రజల అవస్థలు**

*మరిపెడ,జూలై30,ప్రభాతవార్త*



500జనాభా కలిగిన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా మార్చాలనే దశాబ్ధాల కలను నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హామిలకే పరిమితమైంది తప్పా నూతన పంచాయతీల ఏర్పా టుకు నోచు కోలేదు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత సిఎం కేసిఆర్ నూతన పంచాయతీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10,12పంచాయతీలు ఉండగా తండాలు, గూడాలను కలిపి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్తగా 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. అత్య ధికంగా మహబూబాబాద్ జిల్లాలో 461, అత్యల్పంగా ములుగు జిల్లాలో 676పంచాయతీలను ఏర్పాటు చేశారు. మరిపెడ మండలంలో గతంలో 24గ్రామపంచాయతీలు ఉండగా నూతనంగా 24పంచాయతీలను ఏర్పాటు చేయగా మొత్తం 44పంచా యతీలను ఏర్పాటు చేశారు. వీటికి సరిపడా నిధులు లేకపోవడంతో గ్రామ ప్రజలతో పాటు తండావాసులు సతమతమవుతున్నారు. కనీసం పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం నుండి నిధులు తక్కువగా రావడంతో గ్రామాల అభివృద్ధి సమృద్ధిగా సాగక సమస్యల లోగిళ్లలో ప్రజలు సతమతమవుతున్నారు. మా తండాల్లో మా రాజ్యం, మా గూడాల్లో మా రాజ్యం అనే నినాదాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం చేశారని అనడంలో అతిశయెక్తి లేదు. నూతన పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండడం వలన నిధులు తక్కువగా రావడంతో అభివృద్ధి కుంటుపడుతుందని చెప్పవచ్చు. త్వరలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పాత టీఆర్ఎస్ సర్పంచ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నారు. చిన్నచిన్న గ్రామపంచాయతీల్లో నువ్వా నేనా అనే రీతిలో పంచాయతీ పోరు హోరాహోరిగా సాగనుంది.

## గ్యాస్ రాయితీ రాక ఇబ్బందులు

*పరకాల,జులై 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ఫలాలు చాలా మందికి అందటం లేదు. గృహజ్యోతి పథకంలో భాగంగా రూ.500లకే వంట గ్యాస్ సరఫరా చేస్తామని ప్రకటించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు తమ ఖాతాలలో డబ్బులు జయ కాలేదని బ్యాంకుల చుట్టూ గ్యాస్ ఏజన్సీల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి గ్యాస్ తీసుకున్న వారం 10రోజులలో లబ్దిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావాల్సి ఉంది. పరకాల మున్సిపల్, మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో రూ.500గ్యాస్ సిలిండర్ సబ్సీడీ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పురపాలక సంఘం, మండల అభివృద్ధి కార్యాలయంలో ఇప్పటికి రెండు దఫాలు దరఖాస్తు చేశామని అధికారులు స్పందించి తమ ఖాతాలలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని లబ్దిదారులు కోరతున్నారు.

# పల్లె రోడ్లకు మోక్షం ఎప్పుడో..

## నరకంగా ప్రయాణం

### రోడ్డు పనులను పూర్తి చేయాలి

చండూరు, 30జూలై, ప్రభాతవార్త:
అధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా గుంతలమయంగా, చిత్తడిగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని చండూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులతోపాటు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షంపడి గుంతల్లో నీరు నిలుస్తుండటంతో గుంతలు గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి రోడ్లపై ప్రయాణించాలంటే నరకం కనబడుతుందని గ్రామస్తులు ఆందోళన పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

**నరకయాతనగా రోడ్లు:**
మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలు చొప్పరివారిగూడెం, పడమటితాళ్ల, జోగిగూడెం గ్రామపంచాయతీల రోడ్లు వర్షం



పడిందంటే పట్టపగలే ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. కంకర తేలిన రోడ్డుపై ప్రయాణం చొప్పటివారి గూడెం ప్రజలకు నరకయాతనగా మారిందని ప్రజలు వాపోతున్నారు. బంగారిగడ్డ, దోనిపాముల గ్రామాల్లో ప్రజల పరిస్థితి విచిత్రంగా ఉంది. టిప్పర్ల వల్ల తారు రోడ్డు పూర్తిగా గుంతలు కావడంతో మట్టి పోశారు. వర్షాలకు రోడ్డు మొత్తం బురదగా మారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. వర్షం పోయిందటే దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు ఆయా గ్రామాల రోడ్ల నిర్మాణ పనులకు హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమిపాలు కావడంతో ఆ పనులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి: ఏనుగు వెంకట్‌రెడ్డి బిజెపి పార్టీ జిల్లా నాయకులు**



కొత్త గ్రామపంచాయతీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా రోడ్ల నిర్మాణాలు చేపట్టడంలేదు. కనీసం ఇప్పుడైనా అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పందించి రోడ్డు నిర్మాణానికి పూనుకోవాలని కోరుతున్నాను.



## జిల్లాలో 26,376 మంది రైతులకు రుణమాఫీ

ప్రభాతవార్త, సూర్యాపేట:
జిల్లాలో రెండో విడత 26,376 మంది రైతు కుటుంబాలకు రూ.250.07కోట్లు రుణమాఫీ జరిగినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, సీఎస్ శాంతకుమారి తదితరులతో కలిసి రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత, తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ ఛాగంటి అనసూయ, ఆర్డీఓ వేణుమాధవ్‌రావు, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్‌డిఎం బాపూజీ, డిసిఓ పద్మజ, వివిధ బ్యాంకు మేనేజర్లు సహకార సంఘాలు రైతులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని రైతు వేదికలలో రైతు రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని రైతులు అందరూ పాల్గొని విజయవంతం చేశారని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా రైతు రుణమాఫీ చెక్కును రైతుల చేతుల మీదుగా రిలీజ్ చేశారు.

## కురంపల్లి పాఠశాల పక్కన పందుల షెడ్డున తొలగించాలని కార్యదర్శికి ఆదేశాలు

**వార్త కథనానికి స్పందించిన ఎంపిడివో**

**పాఠశాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించి, పందుల షెడ్డు తొలగించిన కార్యదర్శి**

**ఊరికి దూరంగా ఏర్పాటు చేసుకోవాలని షెడ్డు యజమానికి సూచన**

**పునరావృతం అయితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరిక**

చింతపల్లి, 30జూలై, ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ పక్కనే కొందరు వ్యక్తులు పందుల షెడ్డు ఏర్పాటు చేయడంతో దుర్వాసనతో పిల్లలు, పంతుళ్లు మధ్యాహ్న భోజనంచేయలేక వాంతులు చేసుకుంటున్నారని వార్త దినపత్రికలో సోమవారం వెలువడిన " పాఠశాల ఆవరణలో పందుల షెడ్డు" అనే కథనానికి ఎంపిడివో సుజాత స్పందించారు. కురంపల్లి కార్యదర్శి శ్రీకాంత్‌కు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం కార్యదర్శి పందుల షెడ్డును తొలగించిన ఊరి చివర పందుల షెడ్డు ఏర్పాటు చేసుకోవాలని, వాటివలన వచ్చే దుర్వాసనకు పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని పందుల షెడ్డు యజమానిని మందలించి మళ్లీ ఈ సమస్య పునరావృతం అయితే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పాఠశాల ఆవరణలో ఉన్న నర్సరీని 5 రోజుల్లో తీసివేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పిఎంఎస్‌వైఎంకి చాలా మంది దూరం



**- పిఎంఎస్‌వైఎం పథకంపై అవగామన లేక.... కార్మికులు లబ్ది పొందక**

చిట్యాల రూరల్, జులై 30, ప్రభాతవార్త:
శ్రమజీవులకు అండగా కేంద్రం పీఎంఎస్‌వైఎం (ప్రధానమంత్రి శ్రమ యోగిమాన్ ధన్ ఫించన్) పథకం ప్రారంభించారు. గృహ ఆధారిత కార్మికులు, వీధి వ్యాపారులు, బీడి కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇటుక బట్టీలో పనిచేసేవారు, రిక్షా తోలేవారు, వ్యవసాయ సిబ్బంది, నిర్మాణ రంగంలోని కార్మికులు, చేనేత కార్మికులు, ఆడియో-విజువల్ వర్కర్లు వంటి వారు అసంఘటిత రంగం కిందికి వస్తారు. వీరందరూ ఈ పథకానికి అర్హులు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరికి ఈ పథకం వేదోడుగా నిలవనుంది. కానీ, చాలా మందికి అవగాహన లేక పథకానికి దూరమవుతున్నారు. నెలకు రూ. 3వేల పింఛన్‌వృద్దాప్యంలో ఉన్న కార్మికులకు పెన్షన్ ప్రయోజనాలను అందించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రధాన మంత్రి మాన్-ధన్ యోజనను అమలు చేస్తోంది. ఈ పథకం కింద పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతి కార్మికుడికి 60ఏళ్ళు నిండిన తర్వాత ప్రతి నెల రూ.3 వేల పెంఛన్ వస్తుంది. అసంఘటిత రంగంలో పనిచేసేవారు, నెలవారీ ఆదాయం ర. 15వేల కంటే తక్కువ ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. అలాగే ఆదాయపు పన్ను చెల్లించే వారు ఈపిఎఫ్ఓ, ఎన్‌పిఎస్, ఎన్ఎస్ఐసి సబ్‌స్క్రైబర్లు ఈ పథకానికి అనర్హులు. ఈ పథకంలో నమోదు చేసుకోవడానికి వయసు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలి. లబ్దిదారు మధ్యలో ఉండాలి. లబ్దిదారు మధ్యలో చనిపోతే జీవిత భాగస్వామి పథకాన్ని కొనసాగించవచ్చు. నెలకు రూ. 55 నుంచి రూ. 200 కట్టాలి కార్మికుల సహకారం ఆధారంగా ఈపెన్షన్ లభిస్తుంది. ఇందుకోసం ప్రతినెలా రూ. 55 నుంచి రూ.200 వరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. 50శాతం లబ్దిదారుడు, 50శాతం ప్రభుత్వం జమ చేస్తుంది. ఒక వేళ పింఛనుదారుడు (భార్య/భర్త) మరణిస్తే పెన్షన్ మొత్తాన్ని నామినీకి అందజేస్తారు.

**దరఖాస్తు ఇలా చేసుకోవాలి....**
ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో రెండు రకాలుగా దరఖాస్తు చేసుకోవచ్చు. మాన్-ధన్ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫాం నింపిన తరువాత రిజిష్టర్ మొబైల్‌కు ఓటిపి వస్తుంది. ఈ ఓటిపిని ఎంటర్ చేస్తే చాలు. ఆఫ్‌లైన్ ద్వారా అయితే కామన్ సర్వీస్ సెంటర్‌లో వివరాలను అందించి దరఖాస్తు చేసుకోవచ్చు. తప్పనిసరిగా ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలి. మొదటి నెల మీ-సేవా కేంద్రాల్లో రుసుము చెల్లించాకపిఎంఎస్‌వైఎం పించన్ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ తర్వాత బ్యాంకు ఖాతా నుంచే నేరుగా చెల్లించుకోవచ్చు.

## సిఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యవసాయాధికారులు

డిండి, జులై 30, ప్రభాతవార్త
రెండవ విడత రుణమాఫీ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రారంభించనున్న రుణమాఫీ జాబితా ప్రకటన సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిండి మండలానికి సంబంధించిన వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిండి మండలానికి సంబంధించిన రైతులు, మరియు ఏ ఈఓ లు త్రివేణి, పరమేశ్వరి పాల్గొనడం జరిగింది.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

కట్టంగూర్, జులై 30, ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఆశా వర్కర్లను సిఐటియు నాయకులను అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ఒక ప్రకటనలో ఖండించారు. మంగళవారం తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్మికులు చలో అసెంబ్లీ హైదరాబాద్ వెళ్తున్న సిఐటియు నాయకుల ఇళ్లపై జొరబడి అర్ధరాత్రి అక్రమంగా నిర్బంధించడం సిగ్గుచేటన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపుతామని అనుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఎగ్జామ్ పెట్టే విధానాన్ని రద్దు చేయాలని జరిపిన చలో హైదరాబాద్ అనేక నిర్బంధాల మధ్యన కోటి ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతమైందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అరెస్టు అయినవారిలో పెంజర్ల సైదులు, కాసర్ల స్వప్నారెడ్డి, చిత్తలూరి జానకిరాములు తదితరులు ఉన్నారు.